# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 05 మార్చి 2023


## కిక్‌బాక్సింగ్‌లో మెరిసిన కోడూరు విద్యార్థులు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 4 ప్రభాతవార్త



కిక్ బాక్సింగ్‌లో మెడల్స్ సాధించిన చిన్నారులతో జడ్జి అంజనిప్రియదర్శిని, ఉపసర్పంచ్ తోట శివసాయిలు

రైల్వేకోడూరు పట్టణంలోని ఎస్‌కె కోచ్ ఆధ్వర్యంలో కిక్‌బాక్సింగ్‌లో పాల్గొన్న 21 మంది చిన్నారులు ఈనెలలో కర్నూలులో జరిగిన పోటీల్లో విజయవంతంగా చిన్నారులు గోల్డ్ మెడల్ సాధించినట్లు మౌలా తెలిపారు. అదేవిధంగా తిరుపతిలో జరిగిన సౌత్‌జోన్ కౌప్టెన్‌షిప్‌లో జరిగిన కిక్‌బాక్సింగ్‌లో విద్యార్థులు ఎంతో ప్రతిభను కనబరచారని వారందరిని మరింత ఉన్నతస్థాయికి చేరేవిధంగా కృషి చేయాలని కోచ్ మౌలాను రైల్వేకోడూరు సివిల్‌కోర్టు జడ్జి అంజనిప్రియదర్శిని, ఉపసర ్పంచ్ తోట శివసాయిలు పేర్కొన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని మెడల్స్ సాధించి రైల్వేకోడూరుకు మంచిపేరు తీసుకురావాలని, వారందరని అభినందిస్తున్నట్లు ఉపసర్పంచ్ సాయి పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్ గిరీష పిఎస్

రామాపురం.మార్చి04 ప్రభాతవార్త



వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించి ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామాపురం మండలం కాకుళారం గ్రామంలో సర్వే నంబర్ 628/2లో 96.8 ఎకరాలు, మరియు బండపల్లి నందు సర్వే నంబర్ 324లో 108.15 ఎకరాలు ప్రభుత్వ భూమిని కలెక ్టర్ పరిశీలించారు. రాయచోటి నియోజకవర్గంలో ఏపిఐఐసి వారి ద్వారా వివిధ పరి శ్రమలు స్థాపించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబందించి రాయచోటి నియోజక వర్గంలో మినిమం 500 నుంచి 1000 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ నియోజకవ ర్గంలోని తహశీల్దార్‌లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డివో రంగస్వామి, రామా పురం తహశీల్దార్ సత్యానందం, ఆర్ఐ రవికుమార్, సర్వేయర్ ప్రియాంక

## బోయనపల్లెలో అక్రమ కట్టడం కూల్చివేతకు కలెక్టర్ ఆదేశాలు

### రెవెన్యూ అధికారులను అడ్డుకొన్న మూక



బోయనపల్లెలో అక్రమ కట్టడాన్ని తొలగిస్తున్న దృశ్యం, అభ్యంతరంతో అలాగే ఉన్న కట్టడం

రాజంపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త

జాతీయ రహదారి పక్కనే బోగస్ పత్రాలతో నిజమైన లబ్దిదారులకు చెందిన స్థలాలను కబ్జా చేస్తున్న వ్యవహారం బట్టబయలైంది. కలెక్టర్ గిరీషాకు బాధిత మహిళ చేసిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసింది. కళాకారులకు బోయనపల్లెలో కొన్నేళ్ల క్రితం ఇంటిస్థలాలను కేటాయించారు. గృహనిర్మాణశాఖ కార్యాలయం ఎదురుగా ఇదేవిధంగా ఒక కళాకారునికి స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలానికి సంబంధించి స్థానిక అధికారులు స్థలం అప్పగించేందుకు పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌ను బాధితులు కలిశారు. కలెక్టర్ విచారించి చర్యలు తీసుకోవాలని రాజంపేట తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డిని ఆదేశించారు. 3 సెంట్ల స్థలం కంటే అధికంగా ఆక్రమించి రేకులతో గది నిర్మించి చుట్టూ ప్రహరీగోడను నిర్మించి ఉన్నట్లు కలెక్టర్‌కు స్థానిక అధికారులు వివరించారు. ఈ మేరకు దానిని కూల్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. అయితే తమకు 2020లో పట్టా ఇచ్చారని, కరెంటు బిల్లు కూడా తమ పేరుతో ఉందని పత్రాలను రెవెన్యూ అధికారులకు చూపించారు. దీనికితోడు కట్టడాన్ని కూల్చేందుకు వెళ్లిన రెవెన్యూ అధికారులను రెండుసార్లు అడ్డుకొన్నారు. ఓ మూక బృందం అక్కడే మకాం వేసి అధికారులు వెళ్లినప్పుడల్లా అడ్డు తగిలారు. నియోజకవర్గ ముఖ్యనేత కూడ అక్రమ కట్టడాన్ని కూల్చవద్దని ఓ రెవెన్యూ అధికారిని కోరినట్లు సమాచారం. ఈ వ్యవహారం తమ పరిధిలో లేదని, కలెక్టర్ ఆదేశాల ప్రకారమే నడుచుకుంటామని రెవెనూ ్యఅధికారి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శుక్రవారం రాత్రి రెవెన్యూ అధికారులు ఆ కట్టడాన్ని పోలీసుల బందోబస్తుతో వెళ్లి కూల్చారు. ప్రహరీగోడను మాత్రమే కూల్చారు. ఇంటిని మాత్రం కూల్చలేదు. రెవెన్యూ రికార్డుల విచారణలో ఈ కట్టడానికి చూపిన ఇంటిపట్టా నకిలీదని తేలింది. ఆ సమయంలో ఇక్కడ పనిచేసిన తహశిల్దారు రవిశంకర్‌రెడ్డి ప్రస్తుతం తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఎగా కడపలోనే పనిచేస్తున్నారు. దీంతో చరవాణిద్వారా స్థానిక రెవెన్యూ అధికారులు ఆయనకు ఇంటిపట్టా పత్రాన్ని పంపారు. ఆ పత్రంలో ఉన్న సంతకం తనది కాదని, డిప్యూటీ కలెక్టర్ రవిశంకర్‌రెడ్డి స్పష ్టం చేశారు. ఈ విషయాన్ని ఆయన 'వార్త'కు కూడా ధ్రువీకరించారు. ఇలాంటి అక్రమ కట్టడాలు, నకిలీ పత్రాలతో బోయనపల్లెలో లెక్కలే నన్ని అక్రమాలు జరిగి ఉన్నాయి. కలెక్టర్ ఆదిశగా చర్యలు తీసుకొంటే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

## మామిడికి శాపంగా మారిన వాతావరణం

### -సరైన చర్యలు చేపట్టకుంటే రైతులు నష్టపోయే ప్రమాదం

రాయచోటి.మార్చి04 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా పరిధిలోని మామిడి తోటలకు ప్రస్తుత వాతావరణం రైతులు పాలిట శాపంగా మారింది. డిసెంబర్‌లో మొదలైన చలి సంక్రాంతి చుట్టుముట్టిన పొగ మంచు మామిడి తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇప్పటికే పూత ఆలస్యం కావడంతో పాటు వచ్చిన పిందెలు కూడా రాలిపోతున్నాయి. ఉష్ణోగ్రతలులో హెచ్చు తగ్గుల వల్ల పలు రకాల తెగుళ్ల సోకుతున్నాయి. ఈ పరిస్థితులన్ని మామిడి రైతులకు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. మామిడి దిగుబడిపై గంపెడాశలు పెట్టుకున్న రైతులకు నిరాశే మిగిలేలా ఉంది పూత పిందె కట్టే సమయంలో వాతావరణంలో చోటు చేసుకున్న అనూహ్య మార్పులు తోటలపై తీవ్ర ప్రభావం చూపాయి. సాధారణంగా డిసెంబర్ ఆఖరి వారంలోనే మామిడిలో పూత రావాల్సి ఉన్నది కాని ఇప్పుడు మామిడి పూత అధికంగా రావడం జరిగింది. అయితే చలి తీవ్రత హెచ్చు తగ్గులు వాతావరణంలో మార్పులు పొగమంచు వల్లే పూత రావడం ఆలస్యం అయిందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు. మామిడిలో పూత రావడానికి పిందెలు రాలకుండా ఉండడానికి తీసుకోవాల్సిన చర్యలు ఉద్యాన శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.

**సూక్ష్మపోషకాలు వినియోగం.....**

మామిడిలో పూత పిందెలు బాగా రావడానికి జింక్ బోరాన్ లాంటి సూక్ష్మ పోషకాలు సహకరిస్తాయి. ఆకుల్లో పచ్చదనం వృద్ధి చెందేందుకు జింక్ దోహద పడుతుంది. జింకక్ష లోపించిన మొక్కల్లో ఆకులు చిన్నమారి రెమ్మల ఎదుగుదల మందగిస్తుంది. ఫలితంగా మొక్కలు బలహీనపడతాయి. దీంతో పూతరాదు. ఇక బోరాన్ మామిడి పూత పిందో రావడానికి సహాయపడుతుంది. పూత గుత్తల్లో పిందెకట్టే ద్విలింగ పుష్పాలు అధికంగా రావడానికి దోహదపడుతాయి. పూర్తిస్థాయిలో ఫలదీకరణ జరిగి పిందెల అధికంగా ఏర్పడటానికి బోరాన్ ఉపయోగపడుతుంది. చెట్లలో పిందరాలడం ఎక్కువగా కనిపిస్తుంది. కాయలపై బొడుపులు రావడం బంక కారడం పగుళ్ల ఏర్పడటం లాంటి లక్షణాలు కూడా ఉంటాయి. దీనిని నివారించడానికి జింకక్ష బోరాన్ ఉండే సూక్ష్మ పోషకాలు మిశ్రమాన్ని మామిడి చెట్లపై పిచికారి చేయాలి. పూత ఆలస్యమైన తోటల్లో పూమొగ్గలను ఉత్తేజపరిచేందుకు లీటర్ నీటిలో పది గ్రాముల పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాములు ఏరియా చొప్పున కలిపి రెమ్మలు దడిసేలా పిచికారి చేయాలి. పిందె రాలడాన్ని అరికట్టేందుకు 10 లీటర్ల నీటిలో రెండు మిల్లీ లీటర్ల ప్లానోఫిక్స్ కలిపి పూరెమ్మల మొత్తం తడిసేలా పిచికారి చేయాలి.

**తెగుళ్లతోనూ తీవ్ర నష్టం.....**

ఫిబ్రవరి, మార్చిలో కూడా చలి తీవ్రత వల్ల మామిడి తోటల్లో తెగుళ్ల చీడపీడల్లా ఉధృతి పెరిగింది. తేనేమంచు బూడిద తెగులు రసం పీల్చే పురుగులు కనిపిస్తాయి. ఇవి పూత పిందె కాయ దశలో చెత్తను ఆశించి ఎక్కువగా నష్ట పరుస్తాయి. ప్రస్తుతం మామిడి పంటలో తేనే పురుగు తామర పురుగులు, బూడిద తెగులు ఉధృతం ఎక్కువగా ఉన్నది. నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.

**తేనె మంచు పురుగు.....**

ఈ పురుగులు పుష్పగుచ్చాలు పూలు పిందెలు నుంచి రసాన్ని పీలుస్తాయి. దీని వల్ల పూత పిందె రాలిపోతాయి. ఇవి విసర్జించిన తేనెలాంటి తీయని పదార్థంపై కొన్ని రకాల శిలింద్రాలు పెరుగుతాయి. తొటల్లో కలుపు ఎక్కువగా వాతావరణ మబ్బుగా ఉండి గాలిలో తేమశాతం ఎక్కువగా ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు ఈ పురుగు ఉధృతి ఎక్కువ దీని నివారణకు లీటర్ నీటిలో ఒక మిల్లీ లీటర్ లాండ సైకోలోత్రిన్ లేదా మోనోక్రోటోఫస్ పూత ఆకులతో పాటు మొదలు కొమ్మలు పైన పిచికారి చేయాలి.

**తామర పురుగులు......**

మామిడి పూత కాయలు నుంచి తామర పురుగులు రసాన్ని రెండు మిల్లీ మీటర్‌ల పొడవు ఉండి కొత ్త చిగురు వచ్చే దశలో ఆకులపై అసంఖ్యాకంగా చేరుతాయి. ఆకులను గోకి రసాన్ని పీల్చివేస్తాయి. దీంతో చిగురాకులు చిన్నవిగా మారి ఆ తర్వాత రాలిపోతాయి. తామర పురుగుల నివారణ కోసం పిందెలు ఎదిగే దశలో లీటర్ నీటిలో 1.5 ఎంఎల్ టర్మిడాల్ కలిపి పిచికారి చేయాలి.

**బూడిద తెగులు.....**

రాత్రి సమయంలో చలి పగటి పూట వేడి వాతావరణం వల్ల బూడిద తెగులు విజృంబిస్తుంది. పూత పిందెలపై తెల్లని పొడి లాంటి బూజు ఏర్పడుతుంది. దీంతో పూలు పిందెలు రాలిపోతాయి. ఈ తెగులు నివారణకు లీటర్ నీటిలో మూడు గ్రాములు సల్ఫర్ లేదా రెండు మిలీలీటర్‌ల కాంటాక్ట్ ప్లస్ కలిపి పిచికారి చేయాలి.

రైతులు అప్రమత్తంగా పూత సమయం కావునా కాయ దశ అత్యంతం ముఖ్యమైనది ఇప్పుడు అప్రమత్తంగా లేకుంటే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఉద్యాన శాఖ అధికారులు రైతులుకు సూచిస్తున్నారు. పిందెలు కూడా రాలిపోతున్నాయి. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు కావలసిన సూక్ష్మ పోషకాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. చలి అకాల వాతావరణాలతో చీడపీడలు ఆశిస్తున్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యానశాఖ అధికారులు కోరుతున్నారు.

### ప్రభుత్వ అనుమతులు లేకుండా

## పాఠశాల భవనం కూల్చివేత



సిద్దవటం, మార్చి 4, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దపల్లి హరిజనవాడలో ఉన్న మండల పరిషత్ పాఠశాలల ఆవరణలో ఉన్న గతంలో పాఠశాల భవనాన్ని నిర్మించి ఉపయోగించకుండా ఉండడంతో సుమారు రెండు వారాల క్రితం పాఠశాల ఉపాధ్యాయులు లేని సాయంత్రం సమయంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా భవనాన్ని కూల్చివేయడంపై గ్రామ ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో గమనించాల్సిన విషయం ఏంటంటే పాత పాఠశాల భవనాన్ని ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్చి వేయడమే కాకుండా అందులో కిటికీలు కటాంజనం, ఇతర వస్తువులను ప్రభుత్వ అనుమతి లేకుండా తీసుకెళ్లడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూల్చిన భవన నిర్మాణ సామగ్రి పక్కనే పాఠశాల భవనానికి ఉపయోగమున్న అక్కడే పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధిత అధికారులకు కానీ తెలియకుండా తీసుకెళ్లడంపై అధికారుల మౌనం ఎందుకో మరీ. ఈ విషయంపై పెద్దపల్లి హరిజనవాడ గ్రామ మండల పరిషత్ పాఠశాల హెడ్‌మాస్టర్ గీతను వివరణ కోరగా ప్రభుత్వ పాఠశాల కూల్చివేసేందుకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. పాఠశాల సమయం ముగిశాక సిబ్బంది లేని సమయంలో పాఠశాల భవనాన్ని కూల్చివేశారని తెలిపారు. కిటికీలు, ఇతర సామగ్రి ఏమయ్యాయో తమకు తెలియదని వివరణ ఇచ్చారు. మండల ఎంఈవో వంకరయ్యను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని విచారణ చేపడతామన్నారు.

## నీటి గుంటలో పడి బాలుడు మృతి

మైదుకూరు, మార్చి 4, ప్రభాతవార్త:



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో గల నీటి గుంటలో పడి బాలుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చాపాడు మండలం ఆనందాశ్రమం శ్రీ వీంబ్రహ్మేంద్ర మిషనరీ స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న మహబూబ్ బాషా (13) శనివారం ఉదయం ఈతకని వెళ్లి గట్టుమీద నుండి నీటిలోనికి దుకడంతో గుంటలోని బురదలో ఇరుక్కుని శనిపోయాడని తెలిపారు.మృతుని తండ్రి ఖాదర్ భాషా, తల్లి ఖాదర్ భీ కూలి పని చేసుకొని బ్రతికే వారు. ఇతనికి ఒక అక్క, ఒక అన్న ఉన్నట్లు తెలిపారు..

## రూ.4.76కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు

మదనపల్లె, మార్చి 4 ప్రభాతవార్త :



పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రూ.4.76కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ ప్రమీళ తెలిపారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జనరల్ ఫండ్ కింద రూ.4కోట్లు, 14వ పైనాన్స్ కింద రూ.76లక్షలతో రోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని రింగ్ రోడ్డు, సంతరోడ్డు, గ్రూపు థియోటర్ల వద్ద, పెంచుపాడు రోడ్డు, రామారావు కాలనీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. గడప గడపలో ప్రజలు విన్నవించుకొన్న ప్రాంతాల్లో ప్రజా అవసరాల మేరకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి సచివాలయ పరిధిలో రూ.20లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వార్డుల్లో సిసి రోడ్లు, మురుగు నీటి కాలువ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులన్నీ నాణ్యతగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారన్నారు.

## తంబళ్లపల్లెకే కళంకం తెచ్చిన కీచక టీచర్

### - విద్యార్థుల తల్లిదండ్రుల దేహశుద్ధి
### - జరిగిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంఈవో
### - సస్పెండ్ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు



కీచక టీచర్ మొగిలి ఈశ్వర్, విచారిస్తున్న ఎంఈవో త్యాగరాజు

తంబళ్లపల్లె, మార్చి 4, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నడిబొడ్డులో చారిత్రాత్మక టీఎన్ కుటుంబీకులతో పాటు మహా మహులకు ఓనమాలు దిద్దిన పాఠశాల. శనివారం ఓ కీచక టీచర్ తీవ్ర కళంకం తెచ్చి ఉపాధ్యాయ వృత్తికే మచ్చతెచ్చిన సంఘటన తంబళ్లపల్లెలో వెలుగు చూసింది. తంబళ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో గత కొంత కాలంగా పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు మొగిలి ఈశ్వర్ గత కొంత కాలంగా స్థానిక పిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని ఆయన వింత చేష్టలను విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులు కనుగొని శనివారం పాఠశాలలోనే ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేశారు. ఈ విషయమై తల్లిదండ్రులు దేహశుద్ధి అనంతరం ఎంఈవోకు ఫిర్యాదు చేసి అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని తీవ్రంగా ఆగ్రహించారు. హుటాహుటిన ఎంఈవో త్యాగరాజు సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మొగిలి ఈశ్వరయ్యను వెంటనే సస్పెండ్ చేయాలని భవిష్యత్తులో ఇలాంటి అకీత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నట్లు చెప్పారు. పట్టణ నడిబొడ్డు కావడంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఇలాంటి వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పాలని ఆగ్రహించారు.

## గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల దాడులు

### - 19 మంది అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులు అరెస్ట్ - 28 కేజీల గంజాయి, ఒక కారు, 4 బైకులు స్వాధీనం
### - గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు - విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



కడప క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:

జిల్లాలోని గంజాయి అక్రమ రవాణా అమ్మకం చేస్తున్న 19 మంది అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్, ఎస్ఈబీ పోలీసులు దాడులు నిర్వహించి అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 28 కేజీల గంజాయి, ఒక కారు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ వివరించారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్ ఈ గంజాయి అక్రమ రవాణా వివరాలను మీడియాకు తెలిపారు. గత కొంత కాలంగా జిల్లాలోని కమలాపురం, మైదుకూరు, కడప వన్‌టౌన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాపై నిఘా ఉంచి వారిని అరెస్టు చేయాలని తన ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ సీఐ నాగభూషనం, కడప, మైదుకూరు, కమలాపురం సీఐలు, ఎస్సైలతో పాటు వారి సిబ్బంది, ఎస్ఈబీ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఈ అక్రమ రవాణా సమాచారం రావడం తో సిబ్బంది దాడి చేసి 19 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారిలో కమలాపురం స్టేషన్ పరిధిలో అనకాపల్లి, పాయకరావుపేటకు చెందిన కిర ణ్‌కుమార్, సందీప్, కమలాపురం ఎన్‌జీవో కాలనీకి చెందిన పూజారి సాయి, ఇందిరా నగర్‌కు చెందిన మునగా శివకుమార్, పైడిమాన్ కాలనీకి చెందిన సోమేసుల వెంకట లక్షుమ్మ అనే ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. కడప వన్‌టౌన్ పరిధిలోని రాయల్ థియేటర్ సమీపంలోని గుర్రాలగడ్డ వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కొర్రా మచ్చయ్య రాజు, కర్నూలు జిల్లా అక్కంపేట గ్రామానికి చెందిన నవతా చంద్ర శ్రీకాంత్, కడప సాయిపేటకు చెందిన షేక్ అల్లాబకాస్, ప్రకాష్ నగర్‌కు చెందిన సాకే శంకర్, మైదుకూరు మండలం గొల్లపల్లెకు చెందిన నాదం సుష్మంత్‌లను అరెస్టు చేశామన్నారు. మైదుకూరు పోలీసు స్టేషన్ పరిధిలో పోరుమామిళ్ల రోడ్డులో మైదుకూరు విజయ్‌నగర్‌కు చెందిన భూమిరెడ్డి చిన్న చెన్నయ్యగారి పుల్లయ్య, కేశలింగాయపల్లెకు చెందిన పసల వినోద్‌కుమార్, పెద్దక్క, సయ్యద్ ఖాదర్‌వల్లీ, బద్వేలుకు చెందిన రాంబాబు, తిరుపతయ్య, రమేష్, ప్రొద్దుటూరుకు చెందిన మస్తానమ్మ అలియాస్ గౌసియాలతో పాటు సిద్దవటానికి చెందిన కొండయ్యలను అరెస్టు చేశామని వారిని విచారించగా వీరిలో ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు అని ముగ్గురు జిల్లాలో సరఫరా చేసే వారిగా మరో 13 మంది స్థానికంగా గంజాయి అమ్ముకుంటున్నట్లు విచారణలో తేలిందన్నారు. వీరు ఒక్కో ప్యాకెట్‌ను చిన్న పొట్లాలుగా చేసి రూ.300 నుంచి రూ.500లకు అమ్ముతూ యువత ఆరోగ్యాలను నాశనం చేస్తూ అక్రమ డబ్బు సంపాదిస్తున్నారని ఆయన తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, సీఐలు, ఎస్సైలు, సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించడంతో పాటు వారికి రివార్డులు కూడా అందజేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్ఈబీ ఏఎస్పీ నీలం పూజితా, డీఎస్పీ చెంచుబాబు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## చింతమాకులపల్లిలో యువకుడు హత్య

### వారం తరువాత వెలుగులోకి వచ్చిన వైనం

గుర్రంకొండ, మార్చి 4, ప్రభాతవార్త



చింతమాకులపల్లికి చెందిన భాస్కర్.

నడింఖండ్రిగ గ్రామం చింతమాకులపల్లిలో ఓ యువకున్ని గుర్తు తెలియని వ్యకులు హత్య చేసి ఓ గోనె సంచిలో కుక్కి పాడబడ్డబావిలో పడేశారు. వారం రోజుల తురువాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం మేరకూ వివరాలు ఇలా వున్నాయి. యన్. భాస్కర్‌తో పాటు (40) (హత్య కాబడిన వ్యక్తి) నడింఖండ్రిగ, చింతమాకులపల్లికి చెందిన కొందరు వ్యక్తులు శివరాత్రి ముందురోజు నుండీ పేకాట ఆడుతుండేవారు. అయితే పండుగ పోయిన రెండు రోజుల తురువాత పేకాట ఆడుతున్న సమయంలో పోలీసులు వస్తున్నారన్న సమాచారాన్ని చింత మాకులపల్లికి చెందిన వ్యక్తి చెప్పడంతో ఎక్కడివారక్కడ పరారయ్యారు. హత్య కాబడిన వ్యక్తి భాస్కర్ వికలాంగుడు కావడంతో పరిగెత్తలేక చెట్టుపొదలో దాక్కు న్నట్లు తెలిపారు. ఈ భాస్కర్ అప్పటికే రూ. 60వేలు గెలిచాడని స్థానికులు తెలిపారు. దీంతో పేకాట ఆడుతున్న వ్యక్తులే ఇతనిని హతమార్చి ఇతని వద్దనున్న డబ్బుకోసం హత్య చేసి వుండవచ్చునని స్థానికులు తెలిపారు. హత్య చేసి గోణె సంచిలో వేసి అందులో కొన్ని రాళ్ళను కూడా వేసినట్లు తెలిపారు. కొన్ని రోజులుగా కుటుంబ సభ్యులు అందరినీ అడిగినా ఫలితం లేకపోయింది. శనివారం రోజున పశువులకాపర్లు, గొర్రెల కాపరులు చూసి పల్లెవాళ్ళకు సమాచారమివ్వడంతో ఆ పాడుబడ్డబావి దగ్గరకు వెళ్ళి చూడగా కుళ్ళిన భాస్కర్ మృతదేహం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఫోటో:గోణె సంచిలో భాస్కర్ మృతదేహాన్ని కుక్కి బావిలో పడవేసిన దృశ్యం.

## సైబర్ నేరాలపై న్యాయవిజ్ఞాన సదస్సు

పుల్లంపేట, మార్చి 4 ప్రభాతవార్త



సైబర్ నేరాలపై పుల్లంపేట మండల కేంద్రంలోని శివాలయం ఆవరణంలో న్యాయవిజ్ఞాన సదస్సును ఎన్ఎఎల్ఎస్ఎ, ఎపిఎస్ఎల్ఎస్ఎ, డిఎల్ఎస్ఎ ఆదేశాల మేరకు ఛైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటి, నందలూరు మెజిస్ట్రేట్ కె.లత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా సైబర్‌క్రైమ్ అగైనెస్ట్ స్టూ ్డంట్ పైన ఈ న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ టెక్నాలజిని అధికంగా వాడడం వల్ల నేరాలను ఆహ్వానిస్తున్నారని, అత్యాస సైబర్‌నేరాలను ఆహ్వానించేటట్లు చేస్తుందని వివరించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా గ్రాం, సోషల్‌మీడియాను పా ్లంటాంగా చేసు కొని సైబర్‌నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్సనల్ ఫోటోలు, పర్స నల్ ఇన్‌ఫర్మేషన్ ఏది కూడా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాంలో ఫేస్ చేయకూ డదని తెలిపారు. సైబర్ నేరస్తులు పర్సనల్ ఫోటోను వారి ఆధీనంలోకి తీసుకొని బెదిరించడం, డబ్బు అడగడం చేస్తారని తెలియజేశారు. అనవసరమైన లింకులు చాలా వస్తుంటాయని, ఆ లింక్ మీద బహుమతి కోసమని ఓపెన్ చేస్తే మన అకౌంట్‌లో డబ్బులు ఖాళీ అవుతాయని వివరించారు. పిల్లలు సెల్‌ఫోన్‌కు దూ రంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో పబ్జి తదితర గేమ్‌లు ఆడరాదని, అలా ఆడడం వల్ల మన అకౌంట్‌లో డబ్బులు పోతాయని అంతేగాకుండా నేరాలను ఆహ్వానిం చినవారు అవుతారని తెలియజేశారు. తెలియనివారితో చాటింగ్ చేయడం వారికి పర్సనల్ ఫోటోస్ షేర్ చేయడం, ఒటిపి, పాస్‌వర్డ్ చెప్పడం చేయకూడదని కూ డా ఆమె కోరారు. మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైనప్పుడు ఏమి చేయాలో అన్ని విషయాలను ఆమె తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యా లయం నందు మహిళలకు సంబంధించి ఫిర్యాదులు బాక్సు ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఈ సదస్సులో తహశిల్దారు నరసింహకుమార్, డిప్యూటీ తహ శిల్దారు ప్రసన్న, రూరల్ సిఐ పుల్లయ్య, ఎంపిడిఒ ప్రకాశం, లాయర్లు నర సింహులు, ఆనంద్‌కుమార్, మహ్మద్‌అలీ, ఎస్ఐ సుబ్బారెడ్డి, కోర్టు సిబ్బంది, అంగన్వాడి సూపర్‌వైజర్ మణెమ్మ, సిబ్బంది,

## ఈశ్వరీదేవి అమ్మవారి ఆలయంలో వేలం పాటలు

బ్రహ్మంగారి మఠం, మార్చి 04 ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలోని జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి సన్నిధిలో 6వ తారీఖు సోమవారం వివిధ రకాల బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి జగన్‌మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేది మధ్యాహ్నం 3 గంటలకు కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొను హక్కు కొరకు, మరుగుదొడ్ల నిర్వహణ రుసుము వసూలు చేసుకునే హక్కు కొరకు ఈ ఏడాది 01.04.2023 నుండి వచ్చే 31.03.2024 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే బహిరంగ వేలం కాల పరిమితి ఉంటుందని తెలిపారు. బహిరంగ వేలం ద్వారా కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొను హక్కు కొరకు 50 వేల రూపాయలు నగదు రూపేణ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ రుసుము వసూలు చేసుకొను హక్కు కొరకు 30 వేల రూపాయలు నగదు రూపేణ డిపా జిట్ చెల్లించాలని, ఈశ్వరీదేవి మఠంనకు భక్తులు సమర్పించు తలనీలాలు వసూలు చేసుకొను హక్కు కొరకు 25 వేల రూపాయలు నగదు రూపేణ డిపా జిట్ చెల్లించాలని, పాదరక్షలు భద్రపరుచు హక్కు కొరకు 10 వేల రూపాయలు నగదు రూపేణ డిపాజిట్ చెల్లించాలని, వీటన్నిటికి వచ్చే ఏడాది మార్చి 31వ తారీఖు వరకు కాల పరిమితి కలిగి ఉంటుందని తెలిపారు. పాత ధ్వజ స్తంభానికి సంబంధించిన ఇత్తడి రేకు గంటలు వేలంపాట ద్వారా పాడుకొను హక్కు కొరకు 25 వేల రూపాయలు నగదు రూపేణా డిపాజిట్ చెల్లించాలని, పాత ధ్వజ స్తంభం యొక్క దారువు బహిరంగ వేలం ద్వారా పాడుకొను హక్కు కొరకు 5 వేల రూపాయలు నగదు రూపేణ చెల్లించాలని, వీటితో పాటు శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారి చీరెలు వేలంపాట ద్వారా దక్కించుకొనుటకు 2 వేల రూపాయలు నగదు రూపేణా చెల్లించాలని వారు తెలిపారు. బహిరంగ వేలంపాట ముగిసిన వెంటనే డిపాజిట్‌తో కలిపి మూడో వంతు పైకము చెల్లించాలన్నారు. అలా చెల్లించని యెడల వారు చెల్లించిన డిపాజిట్ పైకము అపరాదము క్రింద జమ చేసి వేలంపాట రద్దు చేసి తిరిగి వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ వేలం ద్వారా శ్రీ ఈశ్వరీదేవి అమ్మవారి ఆలయ మఠాధిపతులు శ్రీ వీర శివకుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## పోలీసులు ప్రజలతో మమేకం కావాలి : డిఎస్‌పి

మదనపల్లెక్రైం, మార్చి 4 ప్రభాతవార్త:



పోలీసులు నిరంతరం ప్రజలతో ఉండి వారికి ఎలాంటి చిన్న సమస్యలు వచ్చినా మేమున్నామని భరోసా కల్పించాలని మదనపల్లె డిఎస్‌పి కేశప్ప తెలిపారు. అన్నమయ్యజిల్లా ఎస్‌పి హర్షవర్థన్‌రాజు ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్, శాంతి భద్రతలకోసం బ్లూకోర్ట్స్ వాహనాలు 8 రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రారంభించారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు ప్రముఖ పాత్ర పోషించలని రాత్రిపూట ఎలాంటి నేరాలు జరగకుండా గస్తీని ముమ్మరం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ, ఎస్‌ఐలు చంద్రమోహన్, శ్రీహరహరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్‌ఐ రామాంజులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హనీఫ్‌చే యువగళం టీ షర్టులు పంపిణీ

కలికిరి, మార్చి 4 ప్రభాతవార్త :

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పీలేరు నియోజకవర్గంలో చేపట్టనున్న యువగళం పాదయాత్రకు సంబంధించి రాష్ట్ర టిడిపిమైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ యువగళం టీ షర్టులను శనివారం కలికిరిలో మైనార్టీ యువకులకు, ప్రజలకు పంపిణీ చేశారు. మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హనీఫ్ టిషర్టులపై నారాలోకేష్, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఫోటోలను ముద్రించి సిద్దం చేశారు. సుమారు 500టీషర్టులను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు రాష్ట్రంలోని పలుజిల్లాల నుంచి అధికసంఖ్యలో ముస్లిం మైనార్టీలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సోమవారం సాయంత్రం కలికిరిలో ముస్లిం మైనార్టీ సోదరులతో యువనేత నారాలోకేష్ సమావేశమై పలు సమస్యలపై చర్చించనున్నారన్నారు. కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని హనీఫ్ కోరారు.

## ఆడపిల్లను బతకనిద్దాం... ఆడపిల్లను చదవనిద్దాం

ప్రొద్దుటూరు మార్చి 4, ప్రభాతవార్త



సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం వైఎంఆర్ కాలనీలోని పురవీధులలో భేటీ బచావో.. భేటీ పడావో అవగాహన ర్యాలీ జరిగినది. పట్టణ ఆగ్యకేంద్రం వైద్యాధికారి సునీల్ మాట్లా డుతూ ఆడపిల్లను బతకనిద్దాం.. ఆడపిల్లను చదవనిద్దాం అన్న నినాదాలతో ర్యాలీ జరిగినది. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా పుట్టబోయే ఆడ మగ ఇద్ద సమానమే అన్నారు. లింగనిర్ధారణ అవగాహన కల్పించారు. సొసైటి అధ్యక్షుడు సుబ్బా రెడ్డి మాట్లుడుతూ ఆడపిల్లను వద్దనుకుంటే అమ్మను వద్దనుకున్నట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య విమర్శకులలో అగ్రగణ్యులు రా.రా.

ప్రొద్దుటూరు మార్చి 4, ప్రభాతవార్త



ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకుల్లో అగ్ర గణ్యుడు ..రారా గా ప్రసిద్ధి చెందిన రాచమల్లు రామచంద్రారెడ్డి సాహిత్య రంగానికి చేసిన సేవలు ఎనలేనివని ప్రముఖ కథా రచయిత కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి కొనియాడారు. శనివారం సాయంత్రం మిత్ర జ్యోతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ఆవరణలోని శాఖ గ్రంథాలయంలో రాచమల్లు రామచంద్రారెడ్డి రాసిన లేఖల సంపుటిని ఆవిష్కరించారు. ఈ సభలో కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాహిత్యానికి కొత్త జవసత్వాలను సమకూర్చి కొత్త సంచలనాల వెంట పరిగెత్తిత్తించిన విమర్శకుడు రారా అన్నారు. విమర్శకుడు గానే కాక ఆయన కల్పనా సాహిత్యం అయిన కథలు కూడా రచించారన్నారు. కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను తెలుగులోకి అనువదించారన్నారు. రష్యన్ సాహిత్యం ను సిద్ధాంత గ్రంధాలను తెలుగు లోకి తీసుకొచ్చారన్నారు. తెలుగు అధ్యాపకులు హాజరతయ్య మాట్లాడుతూ రారా జీవితం లో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నా ఎక్కడా రాజీ లేకుండా బతికాడన్నారు. కథారచయిత దాదా హాయాత్ మాట్లాడుతూ విమర్శకులు గా గుర్తింపు తెచ్చుకున్న రారా కథా సాహిత్యం ఎంతో ప్రమాణాలతో వస్తు నిష్టతతో ఉంటుందన్నారు. ఈ సభకు డాక్టర్ దస్తగిరి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మిత్రజ్యోతి సభ్యుడు డాక్టర్ పవన్ కుమార్, జెవి వి సురేష్,రాజేష్, రచయితలు జింకా సుబ్రహ్మణ్యం, వరలక్ష్మి, మహమూద్, కాశివరపు వెంకటసుబ్బయ్య,పల్లవోలు రమణ సృజన శీను పాల్గొన్నారు.

## చల్లా ఆధ్వర్యంలో ప్రతి వారం అన్నదానం

ప్రొద్దుటూరు మార్చి 4, ప్రభాతవార్త



పట్టణంలో కొన్ని నెలలుగా ప్రతి శనివారం సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్‌లోని అన్వర్‌హాల్ వద్ద శనివారం నిర్వ హించిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పాదచారులు ప్రయాణికులు నిరాశ్రయులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, బలపనూరు శ్రీనివాసులు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, నాగ ప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, మంగి శివప్రసాద్, నల్లం శంకర్, కొండూరు వెంకటసుబ్బయ్య, గుడిసె హరీష్ ,ఉయ్యాల మధుసూదన్ రెడ్డి, ఆరేటి పల్లె హేమంత్, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కాలువలపై అక్రమ కట్టడాలను తొలగించండి

ప్రొద్దుటూరు మార్చి 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఖాదరబాద్ గ్రామం వినాయక నగర్ వీధిలో మురుగు నీటి కాలువలు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారని వాటిని తొలగించాలని పంచాయతీ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన వారిపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. అక్కడి ప్రజలు వీధిలో మురుగునీటి కాలువలపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయగా పరిశీలించిన అధికారులు వాస్తవమేనని గ్రహించి అక్రమ నిర్మాణాలను తొలగించి మురుగునీటి కాలువ నిర్మిస్తున్నా రన్నారు కానీ కొంతమంది కబ్జా చేసిన వారు అడ్డుకుంటున్నారని తెలిపారు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన తమపై దౌర్జన్యం చేస్తూ దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు తక్షణమే అక్రమ కట్టడాలను తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డును విశాలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో నాసారీ లక్ష్మీనరసింహా పార్లమెంటు ఎస్టి ప్రధాన కార్యదర్శి ఊట్ల మల్లేష్ బి రమణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శనగల మద్దతు వినియోగించుకోవాలి

### వ్యవసాయ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 4, ప్రభాతవార్త



ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి ప్రొద్దుటూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు గల ప్రభుత్వ బుడ్డ శనగల కొనుగులు కేంద్రాన్ని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం బుడ్డ శనగలకు 5335/- రూపాయలు మద్దతు ధర ప్రకటి%వా%చి శనగలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుచున్నదని ఇందులో ఎటువంటి విమర్శలకు ఆస్కారం లేకుండా దళారి వ్యవస్థ లేకుండా ప్రభుత్వం వారే గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చెయ్యడం జరుగు తున్న దన్నారు. శనగ పంట వేసి పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఇక్కడ మద్దతు ధర కు అమ్ముకోవచ్చని తెలిపారు. రైతు లేవరు బయట మార్కెట్ నందు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగులు కేంద్రములలో అమ్ముకొని లబ్ది పొంద లన్నారు. ఆయన కొనుగోలు కేంద్రం వద్ద ఉన్నటువంటి రైతులతో మాట్లా డుతూ రైతు సోదరులు కొనుగోలు కేంద్రం వద్ద ఏవైనా సమస్యలు వస్తే తమ దృష్టి కి తేవలన్నారు.కొనుగులు కేంద్రాలలో కూలీ ఖర్చుల నిమిత్తం క్వింటాల్ కి 60/-రూపాయలు మాత్రమే చెల్లించవలెనని మరే ఇతర కర్చులు ఉండవని రైతులకు తెలియ జేశారు. కొనుగోలు కేంద్రం వారు ఏదైనా ఖర్చుల నిమిత్తం రైతులతో డబ్బులు వసూలు చేసినట్ల యితే మా దృష్టికి తెచ్చినట్లైతే వారి మీద కఠిన చర్యలు తీసుకొనగలమని తెలియజేసారు. ఇది రైతు ప్రభుత్వం రైతు మేలుకోరకె పని చేస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ రెడ్డి ప్రొద్దుటూరు మండల వ్యవసాయ అధికారి శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని

కడప, మార్చి 4, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నారని దిశ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని పేర్కొన్నారు. శనివారం మహిళల భద్రత -రక్షణ పై అవగాహన కార్యక్రమం కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో,కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ ,ప్రొటెక్షన్ విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు నేటి సమాజంలో మహిళలు వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలు ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు, బాల్యవివాహాలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు అన్నారు. ఆపదలో ఉన్నప్పుడు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలను, సంరక్షణకు, భద్రతకు ఎవరిని సంప్రదించి ముందుకు వెళ్లాల్సి ఉంటుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి, ఎస్సై జ్యోతి, మురళీమోహన్, లక్ష్మీదేవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాధా, షర్మిల భాను, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిశు సంరక్షణ తల్లి బాధ్యత

### డీపీఎమ్ఓ డాక్టర్ లోకవర్ధన్

పీలేరు, మార్చి 4 ప్రభాతవార్తః



శిశుసంరక్షణ తల్లి బాధ్యత బాల్యం ఆరోగ్యంగా గడపాలంటే బిడ్డ అనారోగ్య లక్షణాలు వెంటనే గుర్తించే నైపుణ్యం ప్రతి తల్లికి ఎంతో అవసరమని అన్నమయ్య జిల్లా డీపీఎమ్ఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని తలపుల, రేగళ్లు పీహెచ్‌సీల పరిధిలోని పీఆర్‌సీ కాలనీ, బలిజవీధి, బండ్లవంక సచివాలయం కొత్తపల్లె అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ తమ శిశువుకు అనారోగ్యం లక్షణాలు పై తల్లి తరచూ ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రస్తుత పరిస్థితుల్లో జ్వరం, జలుబు, నీరసం, శ్వాసతీసుకోవడం కష్టం , వాంతి చేసుకోవడం అసాధారణ విరేచనాలు తల్లిపాలు, అదనపు ఆహారం తీసుకోవాలనే ద్యాస లేకపోవడం, శరీరంపై ర్యాష్, మొదలగు అసాధారణమైన లక్షణాలు గమనిస్తూ ఉండాలని ఏదైనా చిన్నపాటి అనారోగ్య లక్షణాలు ఉన్న ప్పుడు దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో ఉచిత చికిత్సలు, సూచనలు, సలహాలు పొందాలని సమీప ఆశా కార్యకర్తల సహకారం తీసుకోవాలని అర్ధ గంట లోపు ముర్రుపాలు పట్టడం, ఆరునెలలు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం , ఆరునెలల తరువాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వడం బిడ్డకు తల్లిపాలు, ఆహారం ఇచ్చే ముందు చేతులను ఆరు పద్ధతుల్లో ఇరవై నిమిషాలు చేతుల శుభ్రత తప్పక పాటించాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా బిడ్డని శరీరాన్ని పూర్తిగా బట్టలతో కప్పి ఉంచడం , చలిగాలి సోకకుండా ఉన్న బట్టలను ధరించడం నిర్దేశించిన సమయంలో ఒకో క టీకాకు నెల వ్యవధిలో పూర్తి టీకాలు ఇప్పించడం మొదలగు అంశాలపై తల్లులకు అవగా హన కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో మహమ్మద్‌రఫీ, కుసుమ, విజయలక్ష్మీ, సుజాత, అమ్మాజీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు

కేవి.పల్లె, మార్చి 4 ప్రభాతవార్తః

వా ్యధినిరోధక టీకాల కార్యక్రమానికి అర్హులైన ప్రతి లబ్దిదారున్ని గుర్తించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రామ్ మానిట రింగ్ ఆఫీసర్ డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. గర్నిమిట్ట పీహెచ్‌సీ పరిధి లోని సొరకాయలపేట గ్రామ పంచాయతీలోని బిల్లులవారిపల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల సెషన్ను ఆయన ఆకస్మి కంగా తనిఖీచేశారు. లబ్దిదారుల డ్యూ లిస్టు, వ్యాక్సిన్లు నిల్వ చేసిన విధానం, సెషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. టీకాల కార్యక్రమం పై సిబ్బందికి గల విషయ పరిజ్ఞానాన్ని నైపుణ్యస్థాయిని పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన లబ్దిదారులతో మాట్లాడి వారికి అందుతున్న ఆరోగ్యసేవలను పరిశీలించి, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ, సూపర్‌వైజర్ పురుషోత్తం, సీహెచ్‌సీ చందనమైత్రి సుధా, రహీనాబేగం, మల్లీశ్వరి, విజయ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రను జయప్రదం చేద్దాం

పీలేరు, మార్చి 4 ప్రభాతవార్తః



యువగళం పేరుతో తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని పీలేరు నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్రీశ్వర కోరారు. నేడు పీలేరు నియోజక వర్గం లోకి అడుగిడుతున్న సందర్భంగా పీలేరు నియోజవర్గ ఇన్‌చార్జి తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు అత్యధికంగా పీలేరుకు చేరుకుని పాదయాత్రలో భాగస్వామ్యం కావాలని కోరారు.యువకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజ రయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువగళం పేరుతో వైసీపీ ప్రభుత్వం పై పోరాటం సాగిస్తున్న యువనాయకులు నారా లోకేష్‌కు బాసటగా నిలవాలని తెలిపారు. పాదయాత్రతో పాటు పీలేరు సమీపంలోని ఐటీఐ కళాశాల సమీపంలో నిర్వహించనున్న బహిరంగ సభకు అన్ని మండలాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. మండలాలవారిగా జరుగుతున్న పీలేరులో బీసీ, కలికిరిలో ముస్లీం మైనారిటీ, చింతపర్తిలో జరిగే మహిళా సదస్సులోను ప్రతి ఒక్కరు పాల్గొనే విధంగా ఆయా వర్గాల నాయకులు ముందుండి నడిపించాలని కోరారు.

## బీసీల సమావేశం విజయవంతం చేద్దాం

### బీసీ రాష్ట్ర కార్యదర్శి పురం రామమూర్తి

పీలేరు, మార్చి 4 ప్రభాతవార్తః



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి నారా లోకేష్ పాద యాత్రలో భాగంగా 6వ తేదీ సోమవారం వేపుల బైలు గ్రామం మదరసా దగ్గర బీసీలతో సమావేశం కానున్నారని ఈసమావేశానికి పీలేరు నియోజకవర్గ స్థాయిలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు నారా లోకేష్‌కు విన్నవించు కోవాలని తెదేపా అనుబంధ సంఘం రాష్ట్ర సాధికార కమిటీ బీసీ కార్యదర్శి పురం రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తెదేపా హయాంలో నారా చంద్రబాబు నాయుడు బీసీలకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అన్నింటినీ వైకాపా ప్రభుత్వం రద్దుచేసిందని అన్ని రకాలుగా బీసీలు మోస పోయారని మన సమస్య లన్నింటినీ నారా లోకేష్ దష్టికి తీసుకుపోయే అవసరం ఉందన్నారు. ఈక్రమంలో పీలేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల వారిగా రంగాల వారిగా బీసీలు పాల్గొని బీసీ ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి పురం రామమూర్తి కోరారు.

## రైతులతో ముఖాముఖి జయప్రదం చేద్దాం

### తెదేపా ప్రముఖ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి

పీలేరు , మార్చి 3 ప్రభాతవార్తః



వాల్మీకిపురం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా వాల్మీకిపురం గండబోయనపల్లె గ్రామ పరిధి దొడ్ల డైరీ దగ్గర 7వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రైతులతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుందని ఆకార్యక్రమానికి వైకాపా ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ చార్జీలు, వ్యవసాయానికి వినియోగించే మందుల ధరలు, వ్యవసాయ బోర్లకు అమర్చే మీటర్లు, పెంచిన నిత్యావసరాల ధరలు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతుల కష్టాలు వైకాపా ప్రభుత్వంలో పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని తెదేపా ప్రముఖ నాయకులు పులి సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ రైతులు మండలాలవారిగా పాల్గొని తమ బాధలు, కష్టాలు చెప్పుకోవడానికి నారాలోకేష్ రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి అందరూ పాల్గొని జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

కేవి.పల్లె, మార్చి 4 ప్రభాతవార్తః

పీలేరులో నారా లోకేష్ యువగళం పాదయాత్రను బహిరంగసభను విజయవంతం చేయాలని తెదేపా అధ్యక్షురాలు గీతాంజలి కోరారు. కేవి.పల్లెలో ఆమె మాట్లాడుతూ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాలనుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శివారెడ్డి, యర్రమరెడ్డి, ఎంజీవి.రమణ, రెడ్డెప్పరెడ్డి, రవిచంద్రారెడ్డి, కష్ణయ్య తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులను వేధించకుండా హాల్ టికెట్లు ఇవ్వాలి

### - ఐసా రాష్ట్ర ఉపాధ్యఉడు షేక్ కాలేషా

రాయచోటి రూరల్, మార్చి 4, ప్రభాతవార్త:

మార్చిలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధించడం సరికాదని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.కాలేషా అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ప్రాక్టికల్స్ పేరిట వేలాది రూపాయలు విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజులు కట్టలేదని కొందరు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ చేసి విద్యార్థులందరికీ సకాలంలో హాల్ టికెట్లు అందేలా తగిన చర్యలు తీసుకొని ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రశాంత వాతా వరణం ఉండేలా విద్యార్థులకు తాగునీరు, గాలి, వెలుతురు, ఫ్యాన్లు, టేబుళ్లు ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో షేక్షావలీ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి

దువ్వూరు, మార్చి 4, ప్రభాతవార్త:

ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్ని కల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులఉ తమ ఓటును సక్రమంగా వినియోగించు కోవాలని తహసీల్దారు రమాకుమారి తెలి పారు. సోమవారం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగంగా మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు వేసే సమయంలో బ్యాలెట్ పేపర్ మీద అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉంటాయని మీకు నచ్చిన వారికి 1 నంబరు వేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఇచ్చిన పెన్నును వాడాలని, సొంత పెన్ను వాడరాదన్నారు. వెళ్లే సమయంలో మీకు చెందిన గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సంతకం చేయాలన్నారు. పై నియ మాలు పాటించి తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. బ్యాలెట్ పేపరు మడత వేయాలని అలా వేయకపోతే ఓటు చెల్లదన్నారు. 1 అని వేయకుండా మిగతా నంబర్లు వేస్తే ఓటు కూడా చెల్లదని అంకె మాత్రమే అభ్యర్థి ఎదురుగా వేయాలన్నారు. ఈ విషయాలపై రెవెన్యూ అధికా రులు పట్టభద్రులకు అవగాహన కల్పిస్తామన్నారు.

## నిధులు మంజూరుతో పెద్ద చెరువుకు మరమ్మతులు



పెద్దతిప్పసముద్రం, మార్చి 4 ప్రభాతవార్త :

పిటిఎం మండలంలోని టి సదుం గ్రామపంచాయతీలోని పెద్ద చెరువు కట్ట మరమ్మత్తులకు సంబంధించి 46 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జైకా పథకం ద్వారా నిధులు మంజూరు కావడంతో నాణ్యత కలిగిన పనులను జెసిపి వాహనం సహాయం ద్వారా కట్టపై ఉన్న ఇరువైపులా ముళ్ళ పదులను రాళ్లను తొలగించి మరమ్మత్తులు పనులను చేపట్టినట్లు ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి తెలిపారు.

## స్వర్ణామృత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



మెడికల్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్.

బద్వేలు అర్బన్, మార్చి 04 ప్రభాతవార్త :

వాసవీ, వనిత క్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం నాలుగు రోడ్ల కూడలిలోని రాజేశ్వరి మెడికల్ స్టోర్ వద్ద వికాస తరంగణి బద్వేలు శాఖ కార్యకర్తలు కె.వి.సుబ్బారావు, కె.వి.సుభాష్ కుమార్, చిందుకూరు శివ కుమార్, పవన్, తులసి రాధికల ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసనం మెడికల్ క్యాంప్‌ను సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం సుమారు 150 మందికి పైగా స్వర్ణామృత ప్రాసనం మందును పంపిణీ చేశారు. మానవ దేహం యొక్క రోగ నిరోధక శక్తి, స్మరణ శక్తి, జ్ఞాపక శక్తి పెంచుతుందన్నారు. ఈ మందును కేవలం పుష్యమి నక్షత్రం రోజు మాత్రమే అందజేయడం జరుగు తుందన్నారు. 21 నెలల పాటు క్రమం తప్పకుండా పిల్లలకు అందించి వారి అభి వృద్ధికి తల్లిదండ్రులు పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు చిందుకూరు శివ కుమార్, యాదాళ్ళ పవన్ కుమార్, ట్రెజరర్ పెసల సుధాకర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు తులసి రాధిక, పెసల శ్రీవాణి, ట్రెజరర్ ముచ్చర్ల మాధవి, వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, జోన్ ఛైర్మెన్ తిరువీధి మురళీ కృష్ణ, అమ్మవారిశాల కమిటీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, పెద్దిశెట్టి రిషికేశవ గుప్తా, సముద్రాల మల్లి, యువజన సంఘం సెక్రటరి పైడిమర్రి సురేష్ బాబుతో పాటు చిన్ని సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్‌ఏ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




సమావేశం జరుగుతున్న దృశ్యం

వేంపల్లె, మార్చి 4, ప్రభాతవార్త :

వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె రైతు భరోసా కేంద్రంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేంపల్లె ఎన్‌పీసీ గాయత్రి మహిళా ఎఫ్‌పీవో, వేంపల్లె ఎఫ్‌పీవోలోని రైతులు, సిబ్బంది కలిసి 19వ సీఎస్‌ఏ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లె మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ హాజయ్యారు. వ్యవసాయాన్ని పర్యావరణ పరంగా, ఆర్థికంగా రైతులను సుస్థిరత వైపు మళ్లించడానికి సీఎస్‌ఏ సంస్థ గత 19ఏళ్లుగా రైతులకు సేవలందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఏపీలో సెర్ప్ ద్వారా మహిళా సంఘాల నిర్వహణలో పురుగు మందులు లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్స హించడం జరిగిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత రైతులను ఉత్పత్తిదారులు ఎంటర్‌టైనర్లుగా మార్చి ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రైతు స్థాయిలోనే ప్రాసెసింగ్ చేసే విధంగా రైతులను ప్రోత్స హించడం జరిగతిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీవోల ఛైర్మన్లు స్వామిరెడ్డి, మల్లేశ్వరమ్మ, నాగన్నర, బీసీవో నాగవేణమ్మ, సీఈవో రాజారెడ్డి, గంగాభవాణి, శ్రీకాంత్, శ్రీవాణి, రైతులు హాజరయ్యారు.

## ప్రొద్దుటూరు నుంచి అరుణాచలానికి బస్సు

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నుంచి అరుణాలచం వెళ్లేందుకు ఈనెల 6వ తేదీ నుంచి రాత్రి 8 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసఉకోవాలని ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాను, పోను టికెట్ ధర ప్రొద్దుటూరు నుంచి రూ.1250, కడప నుంచి రూ.1050, టికెట్ బుక్ చేసుకునేందుకు 9966525210 నంబరును సంప్రదించవచ్చన్నారు. అలాగే ఏపీఎస్‌ఆర్టీసీఆన్‌లైన్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల స్పెషల్ డ్రైవ్

పులివెందుల రూరల్,

మార్చి 4, ప్రభాతవార్త :



సూచనలిస్తున్న దృశ్యం

పులివెందులలో వ్యాధినిరోధక టీకాల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగరాజు యర్రగుడిపల్లె, జెండామానువీధి ప్రాంతాలలో జరుగుతున్న చిన్నపిల్లల టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాలు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏయే వ్యాధులకు ఏ టీకాలు వేయాలి, వేసిన తరువాత జాగ్రత్తలు, తదితర అంశాలను ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. గర్భవతులను కలిసి వారికి అందుతున్న సేవలపై కూడా అడిగి తెలుసుకున్నారు. అలాగే విధి నిర్వహణలో ఏవైనా తప్పిదం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇచ్చిన లక్ష్యాలను కూడా వందశాతం అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.ప్రదీప్, జిల్లా సిబ్బంది మానిరెడ్డి, రెడ్డెయ్య, ప్రసాదుతో పాటు సీనియర్ అసిస్టెంట్ నరేష్, సతీష్‌కుమార్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న ముని గోవర్ధన్

కడప వైద్యవిభాగం, మార్చి 4,

ప్రభాతవార్త:



వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న కడప సిటీ టీడీపీ సెక్రటరీ ముని గోవర్ధన్ ఇంటికి శనివారం టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.పి.సురేష్, సీనియర్ టీడీపీ లీడర్ పోలుదాసు కృష్ణమూర్తి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు గోవర్ధన్ త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.


ఆర్.ఓ.సి.నెం.1394/ E1/2020 తేది: 04.03.2023

**మదనపల్లె పురపాలక సంఘము**

**ఈ-ప్రొక్యూర్మెంటు షార్ట్ టెండరు నోటీసు**

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము (ECV) |
|---|---|---|---|---|
| 1 | Gen. Funds | 598644,598653,598656,598649, 598651,598659,598641,598628, 598646,598643,598760,598763 | 12 | 69.61 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e Procurment market నందు చూడవలెను. మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 04.03.2023 : 11.00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివర తేది : 13.03.2023 : 11.00 AM

బిడ్స్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 13.03.2023 : 11.15 AM

షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము.

## పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్‌పి



నిమ్మనపల్లె, మార్చి 4 ప్రభాతవార్త:

మదనపల్లె డిఎస్‌పి కేశప్ప శనివారం నిమ్మనపల్లె పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సత్వరమే కేసులు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ నెల 1న నిమ్మనపల్లె- మదనపల్లె మార్గంలో రాచవేటివారిపల్లె సమీపంలో ప్రమాదంలో ఇరుక్కొని ఉన్న ఓ వ్యక్తిని సకాలంలో మదనపల్లె ఆసుపత్రికి తీసుకెళ్ళి నిండు ప్రాణాలను కాపాడిన మదన పల్లెకు చెందిన వెంకటరమణకు డిఎస్‌పి కేశప్ప సన్మానం చేశారు. రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా కేశప్ప ఎస్‌ఐ, పోలీసుల పని తీరుపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పాతిమాబీ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు సంఘీభావం



మదనపల్లె, మార్చి 4 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్రలో గంటా నర హరి పాల్గొన్నారు. చిత్తూరుజిల్లాలో గత రెండు రోజులుగా జరుగుతున్న యువగళం పాదయాత్రలో ఆయన సంఘీ భావం తెలుపుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరిగే యువగళం పాదయాత్రలో రోజూ పాల్గొనడం జరుగుతుందన్నారు. నారాలోకేష్ చేపడుతున్న పాదయాత్ర వల్ల పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకొంటూ యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామంటూ లోకేష్ చెప్పడం అభినందనీయమన్నారు.

## జిల్లా కేంద్రం ప్రకటనపై జేఏసి అభినందనలు

మదనపల్లె, మార్చి 4 ప్రభాతవార్త :





తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామంటూ నారా లోకేష్ చెప్పడంపై జేఏసి నాయకులు అభినందనలు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం, సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ మదనపల్లెను జిల్లా కోసం సాధన జేఏసి చేసిన పోరుబాట ఆదర్శనీయంగా నిలిచి పోయిందన్నారు. నారాలోకేష్ యువగళం పాదయాత్రలో రెండు రోజుల క్రితం పుంగనూరు నియోజకవర్గంలో మాట్లాడుతూ మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలను కలిపి నూతన జిల్లా చేస్తామనడం అభి నందనీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భానిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు నాగూరువల్లి, సిపిఐ క్రిష్ణప్ప పాల్గొన్నారు.

## గట్టు వేంకటేశ్వరస్వామి సింహవాహనంపై దర్శనం

రామసముద్రం, మార్చి 4 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలో ఎవలసిఉన్న గట్టు వేంక టేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా నిర్వహించారు. అలాగే స్వామికి అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. సింహవాహనంపై పురవీదుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాజ కుటుం బీకులు పల్లకి ఏర్పాటు చేసి స్వామిని వేడుకగా ఊరేగించారు. భక్తులకు అర్చ కులు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, గ్రామస్థులు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## కనుమరుగైన రూ.2, రూ.5 నోట్లు

రామసముద్రం, మార్చి 4 ప్రభాతవార్త:



రుపాయి నోటా..అబ్బో భలే ఉందే...చూడడానికే ఇది. చెలామణికి ఇస్తే ఆలచనలో పడుతున్నారు. మారుతాయ...లేదా...చివరకి పడేయాలా అన్న సందేహంలో ఉంటున్నారు. ఇదేబాటలో రూ.2, 5నోట్లు కూడా కాలం చెల్లిందా అంటే లేదు.. కానీ అనధికారికంగా మాత్రం వ్యాపారస్థులు వీటిని చెల్లవంటూ కొందరు వెనక్కి ఇస్తున్నారు. రుపాయి...ఐదు రుపాయలు...రెండు రుపాయలు...నోట్లు ఎంత కొత్తగా ఉన్నా చూడడానికే తప్పా మార్పిడి పనికిరావంటున్నారు. దీన్ని బట్టీ చూస్తే వీటికి కాలం చెల్లిందనే చెప్పాలి. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పిడి చేయరాదని చెప్పకపోయినా వ్యాపారులు ఇలా పుకార్లు చేస్తున్నారు. ఒకటి, రెండు, మూడు, ఐదు, ఇరవై, ఇరవై ఐదు పైసాలను నిషేధించింది. ఒకరుపాయి, రెండు రుపాయలు కాయిన్స్ చెందుతాయి. అదే ఒకటి, రెండు, ఐదు రూపాయల నోట్లు చెల్లవట ఇదేమి విడ్డూరమంటూ వినియోగ దారులు అంటున్నారు. వీటిని సంతకు, బజారుకు, చిల్లరకొట్టుకు, టీ దుకాణంకు, కండెక్టర్‌కు ఇచ్చినా తీసుకోవడం లేదని ప్రజలు తెలిపారు. వీటిపై అధికారికంగా ఎలాంటి నిషేధం లేదు. అయితే వ్యాపారస్థులు మాత్రం ఈ నోట్ల ను తీసుకోకుండా వీటిని స్థానంలో ఉన్న నాణ్యలను మాత్రం తీసుకుంటున్నారు. ఈ నోట్లను ఏం చేయాలని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇవి చెలామణిలో ఉన్నాయా.. లేదా.. అధికారికంగా ప్రకటిస్తే బాగుండునని తెలిపారు.

## ఆదాయ వనరులు పెంచాలి : డిపిఓ

కురబలకోట, మార్చి 4 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీలకు ఆదాయ వనరులపెంపుపై దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా పంచాయితీల అధికారి ధన లక్ష్మి తెలిపారు. శనివారం ఆమె కురబల కోట మండలం ముదివేడు గ్రామ సచివాయాలన్ని,అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేశారు. ఈసందర్భగా ఆమె సచివాలయసిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని ప్రజలకు పథకాలు మంజూరు, వివిధ పనుల నిమిత్తం వచ్చే అర్జీదారుల సమస్యలను నిర్ణయిత గడువులోగా పరిష్కరించి సేవలు అందించా లన్నారు. వేసవిలో మంచినీటిసమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవా లన్నా రు. ముదివేడు జాతరకు మంచినీరు, పారిశుద్ధ్య, వీధిదీపాలు, సౌకర్యాలు కల్పిం చాలని గ్రామ సెక్రటరీని ఆదేశించారు. అనంతరం ఆమె చెత్తసంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్తను ఎరువుగా తయారు చేసి రైతులకు కిలో 5 చొప్పున విక్రయించేలా దాన్ని వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. ముది వేడు అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చసి పిల్లలు, గర్భవతులకు అందుతున్న పౌష్టికా హారాన్ని పరిశీలించారు. పిల్లలు తక్కువ బరువు ఉండకుండా గర్భవతులు, తల్లు లు రక్తహీనతలకు గురికాకుండా శ్రద్ధ వహించాలని అండన్‌వాడీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ షెహనాజ్‌బేగం, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఈఓపిఆర్‌డి అబ్దుల్‌సుకూర్, గ్రామ సెక్రటరీ రామప్ప, సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్ సుగుణ పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాలు

కడప కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:



కడప నగరంలోని విజయ దుర్గ కాలనీలో శ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాల 2వ వార్షికోత్సవాలను పురస్క రించుకొని శ్రీశ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పుష్పాండజ మహర్షి ఆశ్ర మం పీఠాధిపతి స్వామి శ్రీదివ్యజ్ఞానానంద గురుదేవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీచౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలను విజయదుర్గ దేవి కాలనీ పార్కు నుంచి బిందె సేవకు శ్రీ విజయ దుర్గాదేవి ఆలయానికి చేరి పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీచౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు గోవిందు నాగరాజు, సీఆర్ఐ సుబ్బ రాయుడు, సంగనాథం ఆంజనేయులు, పల్లా రాధాకృష్ణ, ఇట్టె వేణు, సీఆర్ఐ సునీల్ జయంత్, పాల కొండ్రాయుడు, చెంగా సంటెయ్య, కె.సుబ్బరాజు, కమిటీ సభ్యులు భక్తులు, కాలనీ వాసుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వందశాతం ఫలితాలు సాధించాలి -డిఇఓ

రాజుపాళెం,మార్చి04,ప్రభాతవవార్త.



త్వరలో జరగబోవు పదవతరగతి పరీక్షల ఫలితాలలో 100శాతం ఉండేలా ప్రతి విద్యార్థి చదవాలని డిఇఓ దేవరాజ్ తెలిపారు.మండల పరిధిలోని వెలవలి, టంగుటూరు ఉన్నతపాఠశాలలను డిఇఓ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థి ఏం చదవాలనుకుంటున్నారు, ఏమి కావాలనుకుంటున్నది అడిగి తెలుసుకున్నారు. క్లాసుపరీక్షలలో మార్కులు వివరాలు ఎలాగున్నాయని తెలుసుకొని వెనుక బడిన వారిని ప్రత్యేక శ్రద్ధతో చదివించాలని ఆయాసబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ప్లాన్ చేసుకొని విధ్యార్థులను చదివించి 100 శాతం ఫలితాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో యంఇఓ వెంకటేశ్వర్లు, ప్రదానోపాధ్యాయులు భాస్కర రావు,శ్రీహరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమల ఉత్పత్తికి కేంద్రాలుగా మురుగు కాల్వలు

కడప ఏడురోడ్లు, మార్చి 4, ప్రభాతవార్త:



నగరంలోని పెద్ద మురుగు కాల్వలు చెత్తా చెదారంతో నిండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. దీంతో నగరంలో దోమల దండు దాడులు పెరిగాయి. రేయనక, పగలనక, దోమలు కుదుతూ ప్రజలకు చుక్కలు చూపు తున్నాయి. ఎప్పుడో వానా కాలంలో విజృంభించాల్సిన సీజనల్ వ్యాధులైన డెంగీ, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు దోమల పుణ్యమా అంటూ ఎప్పుడు పడితే అప్పుడు వచ్చి పోతున్నాయి. ప్రతి ఇంట్లో ఒకరో ఇద్దరో ఆసుపత్రుల పాలు అవుతున్నారు. జిల్లా కేంద్రమైన కడప నగరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రాథమిక, ఆరోగ్య కేంద్రాలు, మలేరియా శాఖ ఇవి చాలవంటూ నగరపాలక సంస్థకు చెందిన ఆరోగ్య శాఖ ఇన్ని ఉంటూ దోమల నివారణకు చర్యలు చేపట్టక పోవడం నగర ప్రజలు చేసుకున్న దురదృష్టకరం. గతంలో బుగ్గవంక, మరికి నీటి నిల్వలు, పెద్ద మురుగు కాలువల్లో ఫాగింగ్, పిచికారి ఉపయోగించి దోమల నివారణకు కృషి చేసే వారు. ప్రస్తుతం ఇవన్నీ ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు మరిచిపోయారు. ఈ తరం వారికి దోమల నివారణకు చేపట్టే వీటి గురించి చెబితే వింతగా చూసే పరిస్థితులను అధికారులు కల్పించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు కూడా విస్మరించడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టి వ్యాధులు భారిన కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వివాహ సంబంధాలకు ఉచిత వేదిక రూబేరూ

కడప ఏడురోడ్లు, మార్చి 4, ప్రభాతవార్త:



ఆస్థాన ఏ బాగ్దాదియా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా, మమ్మద్ అలీ సాహెబ్ సహోదరుల పర్యవేక్షణలో రూబరూ రిస్తా ములాఖత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కడప నగరం అల్మాస్ షాదీఖానాలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం 4, 5 తేదీల్లో జరుగుతుంది. వివాహాలు కానీ యువతీ యువకులకు, ఒంటరి యువ మహిళలకు, పురుషులకు సంబంధాలను వారి తల్లిదండ్రుల సమక్షంలోనే చర్చలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ వారికి ఎదురు ఎదురుగా కూర్చొని మంచి పెళ్లి సంబంధాలు మాట్లాడుకునే అవకాశం కల్పిస్తారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్ పాల్గొని మంచి కార్యక్రమం ఉచితంగా ఏర్పాటు చేసిన బాగ్దాదియా సహోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. గత 5 సంవత్సరాలుగా రూబరూరిస్తా కార్యక్రమం ఏర్పాటులో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు.

## కాలగర్భంలో మొల్ల ఆనవాళ్ళు

### 7 నుండి 12 వరకు మొల్ల జయంతి ఉత్సవాలు

బద్వేలు, మార్చి 04 ప్రభాతవార్త :



వాల్మీకి రామాయణాన్ని తెలుగులో రచించి ఆంధ్రుల మన్ననలను పొందిన తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల మాంబ ఆనవాళ్ళు పూర్తిగా కాలగర్భంలో కలిసిపోయాయని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా లోకానికి వన్నె తెచ్చిన మొల్లమాంబకు ఏ విధమైనట్టి గుర్తింపు రాలేదన్నారు. గోపవరంలో ఆమె నివసించిన ఇల్లు, మొల్ల బండ, ఆలయం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని వారు పేర్కొన్నారు. ఆమె రచిం చిన మొల్ల రామాయణాన్ని అంకితం చేసిన రామాలయం, సాహితీ సమరాంగన, సార్వభౌముడైన శ్రీకృష్ణ దేవరాయలు నిర్మాణం చేసిన సభా మండపం శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. కడపలో మొల్ల తెలుగు అకాడమీ ఏర్పాటు చేయాలని, ఆమె నివసించిన గోపవరం గ్రామం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ నెల 7నుండి 12వ తారీఖు వరకు మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు హనుమంతరావు పేర్కొన్నారు.

## యూత్ పార్లమెంటు పెస్టివల్‌లో జ్ఞానాంభిక విద్యార్థిని

మదనపల్లెక్రైం, మార్చి 4 ప్రభాతవార్త:



కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వశాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ పార్లమెంటు-23 పెస్టివల్‌లో మదనపల్లె పట్టణం జ్ఞానాంభిక కళాశాలకు చెందిన విద్యార్థి పాల్గొన్నారు. ఈ పెస్టివల్ కార్యక్రమంలో 87మంది విద్యార్థులు పాల్గొనగా మదనపల్లెకు చెందిన నజీర్, సోఫియా మెహజబీన్‌లు పాల్గొన్నారు. ఇందులో జ్ఞానాంభికకళాశాలకు చెందిన విద్యార్థిని సోఫియా మహజబీన్ ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ఈ విద్యార్థిని జిల్లాస్థాయి లోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడాఎంపిక కావడం విశేషం. ఎంపిలు కూర్చునే చోట సోఫియా కూర్చొని ప్రసంగిస్తె తన అనభూతిని పంచుకొంది. తనకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన కరస్పాండెంట్ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు.

## టమోటా పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, మార్చి 4, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని కొర్రపాడు గ్రామంలో రబీలో సాగు చేసిన టమ్మోట పంటను శనివారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం రైతు శ్రీనివాసరెడ్డి 1.30 ఎకరాల్లో సాగు చేసిన ఆముదం పంటను పరిశీలించారు. మంచి మందులు వాడి అధిక దిగుబడి పొందాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీఈవో ఎల్.నాగస్వర్ణ, యువ రైతు యోదురు నందిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

కడప లీగల్, మార్చి 4, ప్రభాతవార్త:

నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కాలేజీలో శనివారం మహిళా చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ చట్టాలు, మెయింటెనెన్స్ చట్టాలు, గృహ హింస, పౌర క్రిమినల్ చట్టాలు, వరకట్న మరణం, యాసిడ్ దాడులు, కిడ్నాప్, అపహరణ, అత్యాచారం, లైంగిక వేధింపులు, పోక్సో చట్టం, పీఎన్‌డీటీ చట్టం, డొమెస్టిక్ వైలెన్స్ చట్టం, టెలిలా యాప్ గురించి వివరించారు. మహిళలు చట్టాల గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తద్వారా తక్షణం సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాది చంద్రకాంతమ్మ, టెలీ లా న్యాయవాది అరుణకుమారి, నాగార్జున డిగ్రీ మహిళా కళాశాల డైరెక్టర్ బి.శివవిష్ణు మోహన్‌రెడ్డి, జాతీయ సేవవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ సుబ్బనరసయ్య, శ్రావణి, అనంతలక్ష్మి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## బ్యాగు, నగదును బాధితుడుకి అందజేసిన సీఐ

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:



ఆటోలో నగదు, బట్టలు ఉన్న బ్యాగును మరిచిపోయి వెళ్లిన బాధితుడికి శనివారం టుటౌన్ సీఐ జి.ఇబ్రహీం అందజేసిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బద్వేలు మండలం గూడెం గ్రామానికి చెందిన ఉరి విండి గోవిందరెడ్డి అనే వృద్ధుడు తన కుమారుడిని కలవడానికి బద్వేలు నుంచి ప్రొద్దుటూరుకు బస్‌లో వచ్చాడు. ఆర్టీసీ బస్టాండులో దిగి అక్కడ గౌస్‌లాజం అనే ఆటో ఎక్కి గాంధీ రోడ్డులో ఆటో దిగి తన బ్యాగు ఆటోలో మరిచిపోయి వెళ్లాడు. గుర్తించిన ఆయన టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు గుర్తించి సీఐకి అప్పగించారు. బాధితుడికి సీఐ బ్యాగును మరియు అందులో ఉన్న నగదును అప్పగించారు. ఆటో డ్రైవర్ నిజాయితీ మెచ్చి సీఐ రూ.2వేలు నగదు అందేశారు. ప్రతి ఒక్కరూ ఇలాగే నిజాయితీగా ఉండాలని తెలిపారు.

## దళితులకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలి

కడప వైద్యవిభాగం, మార్చి 4, ప్రభాతవార్త:



దళితులు ఏమాత్రం అభివృద్ధి చెందకూడదని ఎక్కడ ఉన్న వారు అక్కడే ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని దీనిని ఎంత మాత్రం సహించేది లేదని దళితులు ఎక్కడ ఉన్నా కూడా మీరు ఇస్తామన్న 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వాలని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు నాగరాజు, వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు శనివారం డీజీహెచ్‌పీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులను అన్ని విధాలా ఆదుకుంటామని వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని చెప్పి నేడు విస్మరించడం సరికాదన్నారు. వారికి ఇస్తామన్న ఉచిత కరెంటు ఎక్కడున్నా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బెస్తలకు అండగా ఉంటా

### - పాదయాత్రలో బెస్త నేతలకు లోకేష్ భరోసా

కడప వైద్యవిభాగం, మార్చి 4, ప్రభాతవార్త:



బెస్తలకు అండగా ఉంటామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ భరో సా కల్పించారు. పుంగనూరులోని బెస్త నేతలు భుకంట సుందర, గిరిగి ఎరయ్య, కాంతరాజు, కుమార్, కృష్ణ మూర్తి, దుర్గా ప్రసాద్‌లు దాదాపు 200 మందికి పైగా నారా లోకేష్ పాదయాత్రలో బెస్తలతో శనివారం పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యాటగిరి రాంప్రసాద్ బెస్తలు ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తెచ్చారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారంపై సమావేశం ఏర్పాటు చేయాలని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్‌కు సూచించారు. సమావేశంలో లోతుగా చర్చించి పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అమల్లోకి తెస్తామని భరోసా ఇచ్చారు. లోకేష్‌ను కలిసిన బెస్తలు ఆయనకు సాంప్రదాయ సిద్ధంగా టోపీ, వల, చేపను బహూకరించారు.

## వైసీపీ అనుబంధ విభాగం అధ్యక్షులకు సన్మానం

కడప కార్పొరేషన్, మార్చి 4, ప్రభాతవార్త:



వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్, మహిళా నాయకురాలు చైతన్యల ఆధ్వర్యంలో శనివారం కడప స్థానిక మాసాపేటలోని రక్షణ కార్యాలయంలో వైకాపా అనుబంధ విభాగాల అధ్యక్షులను ఘనంగా సన్మానించారునీ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అనుబంధ విభాగాలు కష్టపడి పని చేయాలని కోరారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్‌కుమార్, వైఎస్‌ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మల్లూరి జాషువా, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సమరనాథ్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ నాయక్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు డా.శివానాయక్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సాయిదత్తలకు శాలువాలు కప్పి సన్మానించారు.

## 12న వ్యాసరచన పోటీలు

మదనపల్లె, మార్చి 4 ప్రభాతవార్త :

పట్టణంలోని వరాల ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 12న శ్రీ హనుమంతుని జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. 30న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 20సంవత్సరాలు లోపు విద్యార్థిణి, విద్యార్థులకు ఈ పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు 9347507762 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు. 7న కదిరిపౌర్ణమి సందర్భంగా ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.

## రెండు స్కూటర్లు ఢీ... నలుగురికి గాయాలు

మైదుకూరు మార్చి 4, ప్రభాతవార్త

నెల్లూరు - మైదుకూరు జాతీయ రహదారిలో గడ్డమారుపల్లె సమీపాన శనివారం మధ్యాహ్నం రెండు స్కూటర్లు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గడ్డం మారుపల్లెకు చెందిన దస్తగిరి, మస్తాన్. జంగంపల్లికి చెందిన రవికుమార్, సుధేష్‌బాలకు గాయలైనట్లు స్థానికులు తెలిపారు. గడ్డమారుపల్లి నుంచి మైదుకూరుకు రావడానికి జాతీయ రహదారి పైకెక్కిన దస్తగిరి, మస్తాన్‌లను బద్వేల్ వైపు నుండి వచ్చిన రవి కుమార్ వెనకనుంచి ఢీకొనడంతో ఇరువురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 4, ప్రభాతవార్త:



జేఎన్‌టీయూఏ వారు జనవరి, ఫిబ్రవరి-2023లో బీటెక్ 3వ సంవత్సరం మొదటి సెమిస్టర్ నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగంలో మహ్మద్ 82శాతం, షాహిద్ 76.33, కె.మేఘన 73.77, ఈఈఈలో లక్ష్మి రంగమ్మ 86.41, భావన 84.54, రాజేష్ 84.11, మెకానికల్ నందు మహ్మద్ అక్రమ్ 91.65, మహ్మద్ హర్షద్ 87.06, లింగమయ్య 86.71, ఈసీఈ విభాగంలో రీత్యాకల్యాణి 88.44, కౌసల్య 87.11, సరస్వతి 86.22, పీఎస్‌ఈ నందు మహి 89.33, శ్రావణి 88, జి.షామినా 87.89 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్తులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం

### - డీఎంఅండ్‌హెచ్‌వో కొండయ్య

లక్కిరెడ్డిపల్లె, మార్చి 4, ప్రభాతవార్త:



క్షయ వ్యాధిగ్రస్థులను దూరం పెట్టకుండా అందరం ఆదరించాలని అన్నమయ్య జిల్లా డీఎంఅండ్ హెచ్‌వో కొండయ్య పేర్కొన్నారు. శనివారం దేవళంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వ్యాధులను గుర్తించి వారికి న్యూట్రల్ ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవళంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 9 మంది క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి ప్రతి నెల పోషకాలు, మందులు ఉచితంగా అందజేసేందుకు వారిని దత్తకు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏఎన్ఎంలు పర్యటించి సీజనల్ వ్యాధులపైన అవగాహన కల్పించారు. క్షయ వ్యాధిగ్రస్థులను ప్రతి నెలా న్యూట్రిషన్ ఫుడ్ మంచి పౌష్టికాహారం కచ్చితంగా అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డా.రియాజ్ బేగ్, ఎంపీహెచ్‌వో దేవదానం, జీఎన్ఎం సుజాత, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 4, ప్రభాతవార్త:





మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ అథారిటీ ఛైర్మన్ న్యాయవాది చెన్నకృష్ణయ్య పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె సివిల్ జడ్జీ ఫయాజున్నీషా ఆదేశాల మేరకు శనివారం ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వివాహం చేసుకొని గొడవ అయిన వెంటనే విడాకుల వరకు వెళ్లడం మంచిది కాదన్నారు. తెలియని వయసులో బాలికలు ఆత్మ హత్యలకు పాల్పడడం మంచిది కాదన్నారు. బాల్య వివాహాలు చేసుకున్నా చట్ట రీత్యా నేరమన్నారు. మహిళలు చదివి అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2వ రోజు లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

కమలాపురం, మార్చి 4, ప్రభాతవార్త:



పుత్తా నరసింహారెడ్డి స్వగ్రామం మాచిరెడ్డిపల్లెలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా 2వ రోజు భగవన్న సింహ మూలమంత్ర, నృసింహ గాయత్రి, నృసింహ జపం, మంత్ర జపం, అగ్నిప్రతిష్ట, ప్రధాన కలశ స్థాపన, చక్ర మండలారాధన, వాసుదేవ ద్వారాశక్షర ఆయుత హోమం, నృసింహ మూలమంత్ర గాయత్రీ మహోత్స వం, పంచమ సూక్త హోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి దంపతులు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి దంపతులు, పుత్తా లక్ష్మీరెడ్డి దంపతులు, పుత్తా సాయి నరసింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు. ఉదయం 8 గంట కు పాలపళ్ల వృషభ రాజములచే బండలాగుడు పోటీలు జరిగాయి.

## ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలి

### - ఎంఈవో జాఫర్ సాదిక్

కమలాపురం, మార్చి 4, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలోని ప్రగతి ఇ.ఎం. స్కూలులో సైన్స్ ఫేర్ ఏర్పాటు చేయడంతో ఎంఈవో జాఫర్ సాదిక్ హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలన్నారు. శనివారం ప్రగతి స్కూల్లో సైన్స్ ఫెస్ట్ 2023 క్యాక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పాఠశాలలో అటల్ టింకర్ ల్యాబ్ కలిగి ఉండడం కూడా విద్యార్థుల ప్రోత్సాహానికి మరింత దోహదం చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పలు రకాలైన ప్రాజెక్టులను ఆయన సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాఘవరెడ్డి, ఇన్‌ఛార్జి జోహాన్స్, ఉపాధ్యాయులు శర్మ, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లలితా పరమేశ్వరీదేవి ఆలయ అష్టమ వార్షికోత్సవం

కమలాపురం, మార్చి 4, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలోని పాగేరు నది ఒడ్డున వెలసిన త్రిలోక జనని శ్రీశ్రీ లలితా పరమేశ్వరీదేవి దేవాలయ అష్టమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 7వ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పంచామృతాభిషేకం, అలంకరణ, మహా గణపతి హోమం, మహా చండీ హోమాలను చేస్తున్నామన్నారు. ప్రజలు, భక్తాదులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తాదులందరికీ మధ్యాహ్నం అన్నదానం, రాత్రికి భజన కార్యక్రమం ఉంటాయని లలితా పరమేశ్వరీదేవి దేవస్థానం ఛైర్మన్ లింగాల శ్రీలక్ష్మీ శ్రీలలితా పరమేశ్వరి సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు.

## విద్యా సామగ్రి పంపిణీ

జమ్మలమడుగు, మార్చి 4, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు శనివారం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (మన గ్రోమోర్ సెంటర్) ముద్దనూరు వారి తరుపున అట్టలను పంపిణీ చేసినట్లు ఏరియా మేనేజర్ గౌస్ మొహిద్దీన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు చక్కగా చదువుకొని మంచిగా ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. గౌస్‌మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా చదువుకోవాలని మంచి మార్కులు పొందాలని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది వేణుగోపాల్‌రెడ్డి, మన గ్రోమోర్ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ గంగయ్య, సెంటర్ మేనేజర్ విశ్వనాథ్‌రెడ్డి, సిబ్బంది రాజేష్, రజాక్, మానవతా స్వచ్ఛంద సంస్థ సిబ్బంది బ్రహ్మానందం, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట ప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు అపూర్వస్పందన

**-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

రాయచోటి.మార్చి04 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని రాయచోటి నియోజకవర్గ తేదేపా యువనాయకుడు మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రవేశించిన యువగళం పాదయాత్ర మూడో రోజు శనివారం పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో లోకేష్‌బాబుతో కలిసి రాంప్రసాద్‌రెడ్డి మరియు తన అనుచరులతో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో రోజురోజుకు జన సమూహం స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసిపి ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తుందని అయితే ప్రజా బలంలో తెలుగుదేశం పార్టీ ముందుకెళుతోందని ఆయన అన్నారు. ప్రజా స్పందన చూసి వైసిపి ప్రభుత ్వంకు వెన్నులో చలి పుట్టు కొచ్చిందని రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ప్రజల ప్రభుత్వం వస్తుందని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వస్తాడని రాంప్రసాద్‌రెడ్డి ధీమా

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతంపై సిఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్.మార్చి04 ప్రభాతవార్త



విశాఖ పట్టణంలో రెండు రోజులు పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో అనీల్ అంబాని, ఆదాని, దాల్మియా తదితర పారిశ్రామిక దిగ్గజాలు వేదికపై రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని ప్రశంసించారు. ప్రభుత్వం పరిశ్రమలకు వ్యతిరేకమని ఎల్లోమీడియాలో దుష్ప్రచారం చేశారని, ఇవన్నీ కూడా కేవలం వాళ్ల స్వార్ధ రాజకీయలు కోసం వాడుకున్నట్లుగా తేటతెల్లమైందన్నారు. 13 లక్షల పెట్టుబడుల ఎంఒయులు రావడం ఈ రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలుకున్న నమ్మకం స్పష్టం అవుతోందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లోఓ రాష్ట్రం సత్తా చాటుతోందన్నారు.రాబోవు రోజుల్లో ఇవన్నీ అమలైతే రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి, గొప్పగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతం కావడం హర్షణీయమన్నారు.

## అన్నం పరబ్రహ్మాం స్వరూపం

**-సుగవాసి ప్రసాద్‌బాబు**

రాయచోటి. మార్చి 04 ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానం అన్నిదానాల్లో కంటే పవిత్రమైనదని టీటీడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు అన్నారు. శనివారం రాయచోటి పట్టణం పాత రాయచోటిలో వెలసిన శ్రీ దండుమారమ్మ తల్లి జాతర సందర్భంగా ప్రసాద్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు పండుగలు వలన బందువులు స్నేహితులు కలుసుకోవడం జరుగుతుందన్నారు. వీటి వల్ల ప్రజల్లో ఐకమత్యం ఆప్యాయతలు అభిమానాలు ఏర్పడుతాయన్నారు. అనంతరం అన్నదానాన్ని ప్రసాద్‌బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన్నేరు రామాంజులు, సతీష్, కుమ్మరశెట్టి సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణ, వార్డెన్ నాగేశ్వర రావు, రంగయ్య, చరణ్, నాగేంద్ర, సుబ్బరాయుడు, సతీష్, మహేష్, నరేష్, మధు, కటారిశివ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనా పత్రాలతోనే పరిశ్రమలు వచ్చినట్లు కాదు

వేంపల్లె, మార్చి 4, ప్రభాతవార్త :



అవగాహనా పత్రాలతోనే పరిశ్రమలు వచ్చినట్లు కాదని, ఇళ్లు అలకగానే పండుగ అయిపోయినట్లు కాదని కాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 3, 4 తేదీలలో విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 ద్వారా రాష్ట్రానికి పెట్టుబడుల వరద రాబోతున్నట్లు భారీస్థాయిలో పరిశ్రమలు రానున్నట్లు, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య శాశ్వతంగా పరిష్కారం కానున్నట్లు వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి నిరుద్యోగ యువతకు అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కొత్త పరిశ్రమలు దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలు కాపాడుకుంటే అదే పదివేలు అన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానానికి, పోరాటస్ఫూర్తికి ప్రతీక అయిన విశాఖ పట్టణం ఉక్కు కర్మాగారం మూతబడుతూ ఉంటే దానిని కాపాడలేని ముఖ్యమంత్రి కొత్త పరిశ్రమలు తెస్తాడట అన్నారు. ఉట్టెక్కలేనమ్మ స్వర్గానికెక్కదా అన్నట్లుంది ముఖ్యమంత్రి వాలకం అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించి ఉంటే గ్లోబల్ ఇన్వెస్టర్లు సమ్మిట్ పెట్టకుండానే పెట్టుబడులు రాష్ట్రానికి క్యూ కట్టి పరిశ్రమలు స్థాపించి ఉండేవారన్నారు. ప్రభుత్వ అసమర్ధ అవినీతి, అరాచక, కక్ష సాధింపుధోరణి, ఏసీబీ, పీసీబీ, ఐసీబీ దుష్ట సంస్కృతి, వైకాపా నాయకులు రౌడీ మామూళ్లు, రాజధాని అనిశ్చితి, మౌలిక సదుపాయాల కొరత తదితర కారణాలన్నీ పారిశ్రామిక రంగం కుంటు పడిందన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించే వైఖరి మానుకోవాలన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్‌వో

రామాపురం.మార్చి04 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా డిఎం అండ్ హెచ్‌వో కొండయ్య శనివారం మండల కేంద్రమైన రామాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఓపి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య శాఖ పరిధిలోని కుమ్మరపల్లి పంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య ఉప కేంద్రంలోని వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.విజయ్‌కుమార్, డా.వినోద్‌కుమార్ సిహెచ్‌వో ఎలైజర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి

**- మండల పరిషత్ అభివృద్ధి అధికారి పులిరాంసింగ్**

సిద్దవటం, మార్చి 4, ప్రభాతవార్త:




మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీడీవో పులిరాం సింగ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన సిద్దవటం వెలుగు కార్యాలయంలో శనివారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మండలంలోని సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. సిద్దవటం ఫారెస్ట్ బీట్ అధికారి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు అడవికి నిప్పు పెట్టడంతో అడవి జంతువులు అటవీ సంపద దగ్ధం అవుతున్నాయన్నారు. అటవీ శాఖ సిబ్బంది ఆర్పే ప్రయత్నం చేస్తుండగా మరో వైపు నుంచి అడవికి నిప్పు పెడుతున్నారని దీంతో అడవి ప్రాంతంలో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ట్రాక్టర్లతో నీరు నింపేవారమని ఇప్పుడు నిధులు రాకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయన్నారు. దీంతో సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్‌రెడ్డి 5వేల రూపాయలు మాధవరం సర్పంచ్ జానకీరామయ్య రూ.5వేలు జ్యోతి సర్పంచ్ వాటర్ ట్యాంకర్ ట్రాక్టరుకు అడవి జంతువుల దాహాన్ని తీర్చేందుకని తమ వంతు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మేరువా మల్లేశ్వరి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ నూర్, ఎంఈవో శంకరయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారులు శివకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస, ఇన్‌ఛార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, ఏపీవో శివశంకర్‌రెడ్డి, ఏపీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి వార్షికోత్సవం

దువ్వూరు, మార్చి 4, ప్రభాతవార్త:



దువ్వూరులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం నందు శనివారం అమ్మవారి 6వ వార్షికోత్సవాన్ని దువ్వూరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేష సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు, గణపతి పూజ, మహా మంగళహారతి, మంత్ర పుష్పం నిర్వహించారు. రాత్రి సామూహిక ఆర్యవైశ్య మహిళలతో లలితా సహస్ర నామార్చన, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి విశేష వివిధ పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమాలన్నీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లింగం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో జరిపారు. మండలంలోని ఆర్యవైశ్యులందరూ మాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## టీకాలతో వ్యాధుల నుండి రక్షణ

వేంపల్లె, మార్చి 4, ప్రభాతవార్త :



నవజాత శిశువు రోగాల బారిన పడకుండా ఉండాలంటే టీకాలు తప్పనిసరి అని, టీకాలతో వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి నాగరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక 1, 7, 8 సచివాలయాల పరిధిలోని సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం వైద్యులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినబిడ్డ నుండి 16ఏళ్ల వయసు వచ్చే వరకు పలు విడతలుగా ప్రభుత్వం ఉచితంగానే టీకాలు పంపిణీ చేస్తోందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ నిర్దేశించిన కాలమానిని ప్రకారం టీకాలు వేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధుల్లో ప్రత్యేక కార్యాచరణ ద్వారా వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిజాముద్దీన్, హెచ్ఈ షఫివుల్లాబేగంలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్‌కు సంబవంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్వాతిసాయి, సీహెచ్‌వో వెంకటరత్నం సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో ముమ్మరంగా వాహన తనిఖీలు

రాయచోటి.మార్చి04 ప్రభాతవార్త




అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు మరియు నాకా బందీలు పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం, నాటుసారా రవాణా చేస్తున్నారని జిల్లాలో వాహనాలు తనిఖీలు చేసున్నారు. పుల్లంపేట మండలంలోని గ్రామంలో కర్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి ప్రజలకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీస్ అధికారులు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల నియమావళి నిన న్నటి దినం జిల్లాలో సుమారు 42 మందిని మండల తహశీల్దార్ ఎదుట బౌండోవర్ చేశారు. జిల్లాలో ఉన్న బోర్డర్ చెక్ పోస్టలకు అదనంగా 20 చెక్ పోస్టలను ఏర్పాటు చేసి వీడియో రికార్డింగ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తు 24 గంటలూ షిఫ్ట్ పద్ధతిలో పని చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎవరూ అసాంఘీక కార్యకలా పాలకు పాల్పడరాదని అలా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలియజేశారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

పులివెందుల, మార్చి 4, ప్రభాతవార్త :



విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే చర్యలను ఏజన్సీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టరు హరిత పేర్కొన్నారు. శనివారం పులివెందుల కడపరోడ్డులోని బెస్తవారిపల్లె వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర వసతి గృహంలో జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టరు హరిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాలను పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనాలు పిల్లలకు అందిస్తున్నారా అనే విషయాలను హాస్టల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

గోపవరం,మార్చి 4 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు శివార్లలో వెలసిన మహిమాణ్విత స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పాల్గుణ మాస రెండవ శనివారం ఉదయం ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు. శ్రీ స్వామి దివ్య దర్శనంతోనే సర్వ కర్మలూ తొలిగి పోతున్నాయి.ఆలయ పూజారి పెంచలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి.వీడియో కాల్ ద్వారా ఇతర ప్రాంతాల భక్తులు స్వామి కార్యక్రమాలను వీక్షించారు. స్వామిని దర్శించు కొన్న భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు.. అందుబాటులో ఉన్న ఈ స్వామి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగడం తమకు వరంగా మారిందని భక్తులు పేర్కొన్నారు.అంతే కాకుండా పలు రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్న బాదితులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నారు హైదరాబాద్‌కు చెందిన మడుపతి వీరేశం ధర్మపత్ని పరమేశ్వరిలు స్వామి వారి దగ్గర అన్నదానానికి అవసరమైన ఆర్ధిక సహాయాన్ని అందచేసారు. ఇక్కడ జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎంతో మంది ధ్యానంలో నిమగ్నమై తరిస్తున్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## తనిఖీలో వెండి నగలు స్వాధీనం

రాజంపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త

ఎమె ్మల్సీ ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా శుక్రవారం రాత్రి వెండినగలను అర్బన్ సిఐ నరసింహారావు పట్టుకొన్నారు. ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో 21 కిలోల వెండినగలను ఫ్లైయింగ్‌స్క్వాడ్‌కు అప్పగించినట్లు తెలిపారు. కాగా అంతకుముందు కూచివారిపల్లె వద్దే మోటారుబైకులో వెళుతున్న యువకుడి నుంచి కూడా 7 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 4 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వర్ణలతాదేవి మాట్లాడుతూ సమాజంలో పురుషునికి ఎంత ప్రాధాన్యత ఉంటుందో అదే ప్రాధాన్యత మహిళలకు కూడా కల్పించాలన్నారు. అదేవిధంగా సమాజంలోని మహిళలు లీగల్‌సెల్ ద్వారా ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. సమాజంలో న్యాయపరమైన విధి విధానాలను మహిళలు తెలుసుకుని ఉన్నతస్థానానికి చేరుకోవాలన్నారు. వక్తలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి సృజనాత్మకత అవసరం

**ఐహెచ్‌ఎమ్ సుబ్బారెడ్డి**

గోపవరం,మార్చి 4 ప్రభాతవార్త;



విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే సృజనాత్మకత ఎంతైనా అవసరమని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి అన్నారు.మండలంలోని రచాయిపేట ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ప్రత్యే క సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పరిశీలిస్తూండాలన్నారు.బాల్యం నుంచి విద్యార్థులు సృజనాత్మకతోపాటు శాస్త్రీయ అవగాహనను అలవరచుకొనేలా ఇటు తల్లి తండ్రులు అటు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు ఉన్నాయన్నారు.నైపుణ్యత కలిగి ఉపాధ్యాయుల ద్వారా ఉత్తమ మైన బోదనలను నిర్వహిస్తూన్నామనా న్నరు.మెరుగైన ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా చిత్తు కాగితాలతో విద్యార్థులు తయారు చేసిన పలు రకాలైన వస్తువులను ప్రదర్శించారు.ఇటు వంటి మెదడుకు పదును పెట్టే కార్యక్రమాలను విదా ్యర్థుల చేత చేయించడం పట్లా విద్యార్థుల తల్లితండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శేషారెడ్డి, నరహరి, సుబ్బమ్మ, అనీషాబేగం పాల్గొన్నారు.

## విఆర్‌ఏ బాధితులకు న్యాయం చేస్తాం

**సిఐ వరప్రసాద్**

గాలివీడు.మార్చి04 ప్రభాతవార్త



అక్రమ వసూళ్లకు పాల్పడిన విఆర్‌ఏ బాధితులు అధైర్యపడాల్సిన పనిలేదని సరైన ఆధారాలతో గాలవీడు పోలీస్ స్టేషన్‌లో సంప్రదిస్తే తగిన న్యాయం చేస్తామని లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్ తెలిపారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సస్పెండ్ అయిన విఆర్‌ఏ పై రెవెన్యూ అధికారులు, భాధితులు పిర్యాదుతో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. బాధితులు డబ్బులు ఇచ్చినట్లుగా సరైన ఆధారాలతో తమ వద్దకు వస్తే వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## భద్రత అనేది మానవుని అత్యవసరం

వేంపల్లె, మార్చి 4, ప్రభాతవార్త :




మానవాళి మనుగడకు భద్రత అనేది మానవుని అత్యవసరం అని వేంపల్లె ఎస్సై తిరుపాల్‌నాయక్ అన్నారు. వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ భద్రతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై మాట్లాడుతూ కాలుష్య రహిత వాతావరణాన్ని ఏర్పరచుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు మాట్లాడుతూ భద్రత ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక విషయాలలో పురోగతి సాధించగలమని వివరించారు. వైస్‌ప్రిన్సిపల్ నాగేంద్ర, ప్రోగ్రాం అధికారి ఓబుళరెడ్డి, తదితరులు ప్రసంగించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పోస్టర్ల ద్వారా జాతీయ భద్రతా దినోత్సవ విషయాలను వివరించి ఈ ప్రదర్శనలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత జాతీయ భద్రతా దినోత్సవం ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్‌ల సేవలు అభినందనీయం

**- విద్యుత్ శాఖ ఏడిఈ రవిచంద్రశేఖర్**

బద్వేలు అర్బన్, మార్చి 04 ప్రభాతవార్త :



జాతీయ విద్యుత్ లైన్‌మెన్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మైదుకూరు రోడ్‌లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో జాతీయ లైన్‌మెన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విద్యుత్ శాఖ ఏడిఈ రవి చంద్ర శేఖర్, విద్యుత్ ఏఈ చిన్నయ్య లు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా ఏ సమయంలో విద్యుత్ సమస్య ఏర్పడినా నిరంతరాయంగా ప్రజలకు విద్యుత్ సేవలందిస్తున్న లైన్‌మెన్‌ల సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం అట్లూరు ఏఈ విజయకుమార్, రూరల్ ఏఈ చెన్నయ్య, బి.మఠం ఏఈ రవి శంకర్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఏ సమయంలో విద్యుత్ సమస్యలు ఏర్పడినా ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందిస్తున్న లైన్‌మెన్‌ల సేవలను గుర్తించి జాతీయ లైన్‌మెన్ దినోత్సవంగా వారికి కూడా ప్రత్యేక గుర్తింపు ఉండేలా మార్చి 04వ తారీఖున జాతీయ లైన్‌మెన్ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సేవలందించడంలో లైన్‌మెన్‌ల కృషి ఎనలేనిదన్నారు. అనంతరం లైన్‌మెన్‌లు జయరామిరెడ్డి, పవన్ కుమార్, రామచంద్రుడు, మల్లిఖార్జున, వెంకటసుబ్బయ్య, సునీల్ కుమార్, సుబ్బారావు, రమేష్ కుమార్, చెన్నరాయుడు, నాగేంద్ర, రమణయ్యలకు ఏడిఈ రవి చంద్ర శేఖర్ మరియు ఏఈ చిన్నయ్యల చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఎల్ఎంలు, జేఎల్ఎంలు, పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు హక్కుల గురించి తెలుసుకోవాలి

**జూనియర్ సివిల్‌జడ్జి ఎం.సంధ్యారాణి**

రాజంపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త




మహిళలు తమ హక్కులను తెలుసుకుని చైతన్యం కావాలని రాజంపేట జూనియర్ సివిల్‌జడ్జి ఎం.సంధ్యారాణి పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సభాభవనంలో మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో మహిళలనుద్దేశించి న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాల గురించి కనీస అవగాహన మహిళలకు అవసరమన్నారు. ఫోక్సో యాక్టు, భరణం, విడాకులు, గహహింస, వరకట్నం కేసులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పిఎన్ శ్రీనివాసులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఊటుకూరులో కూడ న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. సమావేశంలో పంచాయతి కార్యదర్శి బాలకుమార్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుల్లివీడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 4ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బురాజన్ ఆదేశాల మేరకు శనివారం పోరూమమి ళ్ళ పోలీసుస్టేషన్ పరిధిలోని పుల్లివీడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ సిఐ సురేష్‌రెడ్డి, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పద వ్య క్తులు తారసపడే పోలీసుకు సమాచారం అందించాలని స్థానికులకు సిఐ సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## చెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన యువనేత రితీష్ రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, మార్చి 4ప్రభాతవార్త:



కలసపాడు మండలంలోని చింతలపల్లె గ్రామ వాస్తవ్యులు చెన్నయ్య గుండె పోటుకు గురై హఠాత్తుగా మరణించారు. ఆ వార్త తెలుసుకున్న నియోజకవర్గ యువనేత రితీష్‌రెడ్డి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు.

## మెడికల్ ఉద్యోగుల ర్యాలీ

రాజంపేట అర్బన్, మార్చి 4 ప్రభాతవార్త



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న వారోత్సవాల సందర్భంగా శనివారం రాజంపేట పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డిప్యూటి డిఎంహెచ్ఓ చిన్నిక్రిష్ణ ప్రారంభించారు. పాతబస్టాండులో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వికాస్, డాక్టర్ సౌజన్య, రాజంపేట పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాలలో అంబరాన్నంటిన వార్షికోత్సవ సంబరాలు

**అలరించిన పిల్లల ఆట పాటలు : ఆనందపరవసులైన తల్లిదండ్రులు**

చిట్వేలి, మార్చి 4 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని కెకెవడ్డిపల్లె సమీపాన కార్పొరేట్ ప్రమాణాలతో నిర్మితమై సామాన్య విద్యార్థులను సైతం ఉన్నతస్థాయికి చేర్చుతున్న అక్షర పాఠశాలలో 5వ వార్షికోత్సవ సంబరాలు కరసా ్పండెంట్ రాయి మల్లికార్జుననాయుడు, ప్రధానోపాధ్యాయురాలు రాయి స్రవంతిల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని పిల్లలందరూ వివిధ రకాల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ ఆటపాటలతో అందరిని అలరించారు. తమ పిల్లలు చేసిన నృత్య అభినయాలను, నాటికలను తమ తల్లిదండ్రులు ఆనందంగా వీక్షించారు. ప్రారంభం నుంచి ఈ ఐదు సంవత్సరాలుగా తమ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములుగా నిలిచిన పిల్లలు తల్లిదండ్రులకు, తమ వృత్తితో పిల్లలను ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి మండలస్థాయిలో తమ పాఠశాల పేరు నిలిపిన విద్యార్థులకు కరస్పా ండెంట్ మల్లికార్జుననాయుడు కృతజ్ఞతాభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు, తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, మండల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.